# సందేశమిచ్చే బతుకమ్మ పండుగ..!

నేటినిజం
బుధవారం 7-8-2019

బతుకమ్మ వేడుక నగరవాసుల బతుకుల్లో ముఖ్యమైన భాగమైంది. ఆటలకు, పాటలకు, సంస్కృతీ సాంప్రదాయాలకు వెన్నెల దీపమైంది. అన్నింటికీ మించి ప్రతి ఇంటిలోనూ తానో అందమైన నవ్వుల పువ్వైంది. అనాదిగా బతుకమ్మ పండుగలో ఎన్నో జీవన సందేశాలున్నాయి. బతుకమ్మ పాటల్లో స్త్రీల కష్టాలు, కన్నీళ్ళు సామాజిక స్థితిగతులు కళ్ళకు గట్టినట్లు కనిపిస్తాయి. ఆటలో అన్నింటినీ మరచిపోయినట్లే కష్టాలకు దూరంగా అందరినీ బతుకమనీ అందరికీ మంచి బతుకునివ్వమని, సామూహికంగా కోరుకునే గొప్ప ఉత్సవంగా ఈ పండుగను సాహితీ ప్రియులు, సాంస్కృతిక వేదికలు అభివర్ణిస్తున్నాయి. ఒకరు పాడుతుంటే మరొకరు కోరస్‌లా తిరిగి పాడుతూ ఆడుతుంటే ఆ సుందర దృశ్యాన్ని చూసేందుకు రెండు కళ్ళు చాలవు. ఆ దృశ్యం మనోహరంగా చూపరులకు ఆహ్లాదం కలిగిస్తుంది. వినే కొద్దీ పాటలు వినబుద్ధవుతుంది. ఇలాంటి ఈ వేడుక తెలంగాణకే ప్రత్యేకం. అందునా ఈ వేడుక చివరి రోజులైన సద్దుల బతుకమ్మను భాగ్యనగరంలో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా మారింది. తెలంగాణ ఏర్పడ్డాక అధికారిక పండుగగా బతుకమ్మ గుర్తించారు. గత ఏడాది ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ వేడుకను ప్రపంచం మొత్తం ఇటువైపు దృష్టి సారించేలా నిర్వహించేరు. ఈ ఏడాది బతుకమ్మ వేడుకలు ఒకరోజు ముందుగానే రాష్ట్రం లోనే ప్రతి ఆదివారం బతుకమ్మ సంబరాలు మొదలవ్వడం మనం గమనిస్తున్నాం..!

తెలంగాణ ఉద్యమ సమయం నుంచి బతుకమ్మ పోరు గీతమైంది. ఒక్క భాగ్య నగరమే కాదు, చిన్న చిన్న ఊర్లల్లో, గ్రామాల్లో, ఉంటున్న చోటే బతుకమ్మ ఆడాలనే స్పృహ ప్రజలలో పెరిగింది. వేడుకల వేళ సాయంత్రం కాగానే మహిళలు, యువతులు, చిన్నారులు ఒక చోట బతుకమ్మలు చేరి ఆడటం తిరిగి ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉంది. ఆ రోజుల్లో ఏ గల్లీలో విన్నా ఇవే పాటలు మార్మోగుతుంటాయి. నగరంలో ఎక్కువగా దాండియా, గర్బా నృత్యాలు కనిపిస్తుంటాయి. ఇవి ఎక్కువగా ప్రచారం పొందుతుంటాయి. ఈ పరిస్థితి ఇపుడిపుడే మారుతోంది. బతుకమ్మకు ముందు తొమ్మిది రోజులు నగరంలోనే కాదు ఇతర రాష్ట్రాల ప్రజలూ బతుకమ్మ ఆడుతుండటం విశేషం. వీటితోపాటు తెలంగాణ కే ప్రత్యేకమైన ఈ సంప్రదాయాన్ని కొనసాగించి యువతరానికి అందించాల్సిన బాధ్యతను తెలంగాణ జాగృతి కొన్నేళ్ళుగా నిర్వర్తిస్తోంది. తెలంగాణ ఉద్యమంలో మహిళలను భాగస్వాములను చేసేందుకు ఆ సంస్థ బతుకమ్మను ఒక సాధనంగా చేసుకుంది. ఆ దిశగా విజయం సాధించింది. అన్ని ప్రాంతాల ప్రజలకు రాష్ట్ర సంస్కృతిపై అవగాహన పెంపొందించే ప్రయత్నం జరిగింది. ఒకప్పుడు తెలంగాణ ప్రాంతంలోనే జరుపుకునే పండుగను తెలంగాణ వాసులు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడున్నా చేసుకునేలా వారిలో చైతన్యాన్ని తీసుకొచ్చిన విషయం అందరికీ విదితమే. బతుకమ్మ పండుగలా మనం బతుకంతా నవ్వాలి. మన తోటివారిని నవ్వించాలి..!!

# ప్రత్యక్షప్రసారాలు చెయ్యం

**– అయోధ్య కేసులో స్పష్టంచేసిన సుప్రీంకోర్టు**

న్యూఢిల్లీ, ఆగస్టు 6(ఆర్‌ఎన్‌ఎ) : అయోధ్య వివాదంపై సుప్రీంకోర్టు రోజువారి విచారణ చేపట్టనుంది. కాగా ఈ విచారణ ప్రక్రియను ప్రతీరోజు ప్రత్యక్ష ప్రసారం లేదా రికార్డింగ్ చేయాలని దాఖలైన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు మంగళవారం తోసిపుచ్చింది. ప్రత్యక్ష ప్రసారాలు చెయ్యలేమని స్పష్టం చేసింది.

వివరాల్లోకి వెళితే.. రామజన్మభూమి–బాబ్రీమసీదు (అయోధ్య) వివాదంపై రోజువారీ విచారణ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనంలో ప్రారంభమైంది. విచారణను ప్రత్యక్షప్రసారం లేదా రికార్డింగ్ చేయాలని కేఎన్ గోవిందాచార్య దాఖలు చేసిన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అలాంటిదేమీ ఉందని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసు విచారణను చేపట్టింది. మధ్యవర్తుల ద్వారా ఈ సమస్యను పరిష్కారించాలన్న ప్రయత్నం విఫలమైన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయోధ్య వివాదంలో సామరస్యపూర్వకంగా సమస్యను పరిష్కరించడానికి అవకాశముంటే సూచించాలని ఈ ఏడాది మార్చి 8న సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యులతో కమిటీని నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ జడ్జి ఎఫ్.ఎం.ఖలీఫుల్లా, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు శ్రీశ్రీ రవిశంకర్, ప్రముఖ సీనియర్ న్యాయవాది శ్రీరామ్ పంచు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. అయితే దీనిపై గతవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం.. అయోధ్య అంశంలో సామరస్యానికి మధ్యవర్తిత్వ కమిటీ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని అభిప్రాయపడింది. దీంతో దీనిపై తామే రోజువారీ విచారణ చేపడతామని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

# కశ్మీర్‌పై మాజీ క్రికెటర్ల ట్వీట్లవార్

**– అఫ్రీది వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన గంభీర్**

న్యూఢిల్లీ, ఆగస్టు 6(ఆర్‌ఎన్‌ఎ) : జమ్మూకశ్మీర్‌లో 370 అధికరణను రద్దు చేస్తూ సోమవారం భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందింది. మంగళవారం పార్లమెంట్‌లో బిల్లుపై బీజేపీ, కాంగ్రెస్ సభ్యుల మధ్య తీవ్ర చర్చ సాగింది. ఇదిలా ఉంటే 370 అధికరణను రద్దు చేయడాన్ని పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిదీ వ్యతిరేకించాడు. ట్విటర్ వేదికగా స్పందిస్తూ.. ఐరాస తీర్మానం ప్రకారం.. మనందరిలాగే కశ్మీరీ ప్రజలకు ప్రాథమిక హక్కులను ఇవ్వాల్సిందేనని ట్వీట్ చేశారు. అసలు ఐరాస ఎందుకుందని, ఇప్పుడెందుకు నిద్రపోతోందని అఫ్రీది ప్రశ్నించారు. మానవత్వానికి వ్యతిరేకంగా కశ్మీర్‌లో నేరాలు, స్వయం ప్రతిఘటనలు జరుగుతున్న విషయాన్ని గుర్తించాలని, అగ్రరాజ్య అధినేత ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని నోరు పారేసుకున్నాడు. ఇందుకు భారత మాజీ క్రికెటర్, భాజపా ఎంపీ గౌతమ్ గంభీర్ దీటుగా సమాధానమిచ్చాడు. అఫ్రిదీ ఎప్పుడూ చురుగ్గా ఉంటాడు. ఈ విషయాన్ని తెలిపినందుకు అతడిని అభినందించాలి. అయితే అఫ్రిదీ ఒక చిన్న విషయాన్ని మర్చిపోయాడు. ఇవన్నీ జరుగుతోంది పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోనే. కాబట్టి ఆందోళన చెందకు. త్వరలోనే అక్కడి పరిస్థితులను కూడా సరిచేస్తామని తనదైన శైలిలో జవాబిచ్చాడు. జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ను మోదీ సర్కారు రద్దు చేసి.. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన విషయం తెలిసిందే.

# 370 ఆర్టికల్ రద్దు కావాల్సిందే

**భిన్నంగా స్పందించిన అద్దంకి దయాకర్**

హైదరాబాద్,ఆగస్ట్6(ఆర్‌ఎన్‌ఎ): ఆర్టికల్ 370 రద్దును కాంగ్రెస్ వ్యతిరేకించగా అనూహ్యంగా రాష్ట్ర కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మాత్రం సమర్థించారు. 370 ఆర్టికల్ రద్దు కావాల్సిన అవసరం ఉందని, దీనిని ఎప్పుడో రద్దు చేయాల్సిందని, కానీ కాలేదని తెలంగాణ పీసీసీ నేత అద్దంకి దయాకర్ అన్నారు. జమ్మూ కశ్మీర్‌కు సంబంధించి కేంద్రం సోమవారం రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లుపై స్పందించిన ఆయన 35ఏ అనేది భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందని.. రద్దు కావాలి, కానీ కాలేదని అన్నారు. అయితే వాటిని రద్దు చేయడానికి కేంద్రం ఎంచుకున్న మార్గం ప్రజాస్వామ్యంలో పారదర్శకంగా ఉండాలన్నారు. బీజేపీ ఈ నిర్ణయం తీసుకుని, ఈ నిర్ణయాన్ని సమర్థించాలని, లేకపోతే దేశద్రోహి అని అంటే అది ఏకపక్షమవుతుందని అద్దంకి దయాకర్ విమర్శించారు. అయితేఇదో మంచినిర్ణయమని అన్నారు. కాశ్మీర్ ప్రజలకు స్వేచ్ఛ కలిగిందన్నారు.

# కాశ్మీర్‌లో సవాళ్లను అధిగమించాలి

హైదరాబాద్, ఆగష్టు 6:ఆర్టికల్ 370 రద్దుతో ఇప్పుడు కాశ్మీర్‌లో అసులసిసలు సవాళ్లు ముందున్నాయి. ముళ్లబాటను చదును చేసుకుంటూ పోవడం అంత సులభంకాదు. ఎందుకంటే అక్కడ తిష్టవేసి కూర్చున్న ఉగ్రమూకలను ముందుగా తుదముట్టించాలి. ఉగ్రమూకలకుపాక్ నుంచి అందుతున్న సాయం రాకుండా చూడాలి. సరిహద్దుల్లో ఇకముందు మరింత పటిష్ట భద్రత ఏర్పడాలి. పాక్ పన్నాగాలను గట్టిగా తిప్పికొట్టగలగాలి.

ఉగ్రమూలాలను వెదికి యువతను సన్మార్గంలో పెట్టడం ద్వారా ఉగ్రదళాల్లో చేరకుండా చూడాలి. అక్కడి ప్రజలకు శాంతి సందేశం ఇవ్వగలగాలి. ప్రజలను భారత్‌లో మమేకం చయాలి. ఉద్యోగ ఉపాధి రంగాల్లో అవకాశాలు పెంచాలి. కాశ్మీర్ వదిలి పారిపోయిన పండిట్లను తిరిగి వారి స్వస్థలాలకు చేరేలా చేయాలి. వపోగొట్టుకున్న వారి ఆస్తిపాస్తులను తిరిగి వారికేచెందేలా చేయాలి. అందుకనేమో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై దేశవ్యాప్తంగా ఉన్న కశ్మీరీ పండిట్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోజు తమకు దీపావళి అని, కేంద్ర చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు గత ఏడు దశాబ్దాలుగా పండిట్లను ఉచకోత కోశారు. బలవంతంగా మతమార్పిడులు చేశారు. సొంత దేశంలోనే కాందిశీకులుగా బతికేలా వారు దుర్భరజీవితాలు గడిపారు. గత పాలకులు చేసిన తప్పిదాన్ని మోదీ సర్కారు సరిచేసిన దరిమిలా ఇప్పుడు కాశ్మీర్‌లో శాంతి కుసుమాలు వెల్లి విరియాలు. చందమామపై ప్లాట్లు కొనుక్కుని ఇల్లు కట్టుకోవడానికి రెడీ అయిన మనం ఇతంకాలం కాశ్మీర్‌లో ఓ అందమైన ఇల్లు కట్టుకునే అవకాశం కోల్పోయాం. 370 రద్దుతో ఇప్పుడు భారతదేశంలో ఎవరనా కాశ్మీర్‌కు స్వేచ్ఛగా వెళ్లేలా అవకాశం దక్కింది.

ముందుగా కాశ్మీర్లో ఉండే హక్కును పొందాం. జాబిల్లి సంగతిపక్కన పెట్టి కళ్ల ముందున్న కాశ్మీర్‌లో అడుగుపెట్టే అవకాశం దక్కింది. మొత్తంగా దశాబ్దాలపాటు సాగుతున్న కశ్మీర్ సమస్యకు ఓ పరిష్కారం ఆరంభమైంది. కశ్మీర్ ఎజెండాలోని తొలి అంకాన్ని బీజేపీ–సారథ్య ప్రభుత్వం విజయవంతంగా పూర్తిచేసినందును మిగతా సమస్యలను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ పోవాలి. అలాగే కాశ్మీర్ విషయంలో విపక్షాలు అనుసరించిన తీరును దేశం యావత్తూ ఎండగట్టాలి. ఓ మంచి ప్రయత్నాన్ని అడ్డుకున్న కాంగ్రెస్, తదితర పార్టీలను ప్రజలు దూరంగా పెట్టాలి. ఇక తాజా ఆదేశాలతో ఇన్నాళ్లూ రాష్ట్రంగా ఉన్న జమ్మూ కశ్మీర్ ఇక దేశంలోనే అతి పెద్ద కేంద్ర పాలిత ప్రాంతంగా అవతరించబోతోంది. కార్గిల్, లద్దాఖ్ అనే 2 జిల్లాలు మాత్రమే ఉన్న పర్వత ప్రాంతం 'లద్దాఖ్' పేరిట మరో కేంద్రపాలిత ప్రాంతంగా మారుతోంది. అవిభాజ్య జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ పదవీకాలం ఇక అన్ని రాష్ట్రాల్లో మాదిరే ఐదు సంవత్సరాలే ఉంటుంది. అవిభక్త కశ్మీర్‌లో సీట్ల సంఖ్య 111. ఇందులో లద్దాఖ్‌లో ఉన్న 4 సీట్లు కూడా ఉన్నాయి. లద్దాఖ్‌ను తీసేస్తే ఈ సీట్ల సంఖ్య 107గా ఉంటుంది. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం మరో 7సీట్లు కలిపి ఈ సంఖ్యను 114కు పెంచుతామని బిల్లును ప్రవేశపెడుతూ అమిత్ షా ప్రకటించారు. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి త్వరలోనే డీలిమిటేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తారు. అది ఇచ్చే నివేదిక ఆధారంగా నియోజకవర్గాల సరిహద్దులను మార్చేస్తారు. రిజర్వేషన్లు కూడా వర్తింపజేస్తామని కేంద్రం ప్రకటించింది. అంటే గుజ్జర్లు, వాల్మీకి కులస్తులు సహా ఎస్టీలకు కొన్నిసీట్లు దక్కుతాయి. ఒకవేళ పండిట్లు తిరిగొస్తే వారికి కూడా కొన్నిసీట్లు ఉంటాయి. కొన్ని రాష్ట్రాల్లో మెజారిటీలు ముస్లింలు. మైనారిటీలు హిందువులు. కేంద్ర రాయితీలన్నీ మైనారిటీ కోటా కింద మెజారిటీ ముస్లింలకే దక్కుతున్నాయి. కశ్మీర్ లోయ అందులో ఒకటి. ఈ దృష్ట్యా మైనారిటీగా ఉన్నవారికే ఫలం దక్కేట్లు చూసేందుకు పండిట్లకు రిజర్వేషన్లు కల్పించే అవకాశాలున్నాయి. వీరితో పాటు ఎస్సీలకు కూడా కొన్ని సీట్లు రిజర్వ్ చేయవచ్చు.

2026 దాకా లోక్‌సభ నియోజకవర్గాల పెంపు జరపరాదన్న నిబంధన ఉన్నందున ప్రస్తుతం ఉన్న 6 సీట్లు కొనసాగుతాయి. ఇందులో ఒకటి లద్దాఖ్‌కు పోతే మిగిలేవి 5 కశ్మీర్‌కు చెందుతాయి. మొత్తంగా జమ్మూకశ్మీర్ చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలయింది కనుక దేశం యావత్తూ కేంద్రం తీసుకున్న చారిత్రకనిర్ణయాన్ని సమర్థించాలి. దశాబ్దాలుగా నలుగుతున్న కశ్మీర్ అంశంపై మోదీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుని ఇప్పుడు జమ్మూ–కశ్మీర్‌ను పూర్తిగా భారత్‌ఓ విలీనం చేయగలిగింది. ఆనాడు నెహ్రూ చేసిన పాపాన్ని ఇప్పుడు సరిఇద్దడంతో నవభారతానికి నాందిపలికారు. హైదరాబాద్ స్టేట్ విలీనం జరిగినట్లుగానే కాశ్మీర్ విలీనం జరిగివుంటే, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను ఆనాడే కైవసం చేసుకుని ఉంటే ఇవాళ ఇంతటి దురవస్థ ఉండేది కాదు. ఈ చర్చ జరిగేది కాదు. జమ్మూ–కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370 అధికరణానికి ముగింపు పలికింది. దీంతో ప్రత్యేక రాజ్యాంగం, అధికారాలు రద్దయ్యాయి. భారత రాజ్యాంగంలోని నిబంధనలన్నీ సంపూర్ణంగా ఈ రాష్ట్రానికి వర్తించేందుకు వీలు కలిగింది. జమ్మూ–కశ్మీర్‌లో స్థానికతను నిర్వచించడానికి, వారికి ప్రత్యేక హక్కులు కల్పించడానికి ఆ రాష్ట్ర అసెంబ్లీకి ఇచ్చిన 35ఎ అధికరణం కూడా ఈ చర్యతో అటకెక్కింది. మొత్తంగా ఇప్పుడు కాశ్మీర్ చికిత్సతో భవిష్యతం బంగారు బాటపడేలా కేంద్రం అన్ని రకాల చర్యలు తీసుకోవాలి.

# కాశ్మీర్‌పై తిలాపాపం తలాపడికెడు

**శాంతికి విఘాతంకలిగించిన గత పాలకులు**
**అందుకే 370 రద్దుకు తప్పని చర్యలు**

న్యూఢిల్లీ,ఆగస్ట్6(ఆర్‌ఎన్‌ఎ): కాశ్మీర్‌లో సంకీర్ణ సర్కార్ ద్వారా శాంతిని నెలకొల్పాలని బిజెపి గతంలో చేసిన ప్రయత్నాలకు ఓ రకంగా మెహబూబా ముఫ్తీ తూట్లు పొడిచారనే చెప్పాలి. అంతకుముందు అబ్దుల్లాల కాలంలోనూ వారు కాశ్మీర్‌లో శాంతి చర్యలకు పూనుకోలేదు. దీంతో ఉగ్రమూకలు దీనిని అలసుగా తీసుకుని స్థానికంగా తిష్టవేశారు. ముఫ్తీ కాలంలో సైనిక చర్యను అడ్డుకుంటూ ఆమె సైన్యంపైనే కేసులు పెట్టించారు. ఇదో రకంగా ఉగ్రవాదులకు ఊతంగా మారింది. అక్కడ ఉగ్రవాదులను ఏరివేయాలన్న సంకల్పాన్ని దెబ్బతీసారు. కాశ్మీర్ అభివృద్ధికి వేలకోట్ల రూపాయను కేటాయించినా, అక్కడ యువత పాక్ ఉగ్రవాద ఉచ్చులో ఇరుక్కుంటూ భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుంటోంది. తొలిదశలో స్వాతంత్ర్యా నంతరం నెహ్రూ అవలంబించిన విధానాల కారణంగా అక్కడ ఉగ్రమూకలు తిష్టవేసి హిందువులను ఊచకోత కోశాయి. లక్షలాది కుటుంబాలను తన్ని తరిమేశాయి. అక్కడే ఉండాలనుకున్న వారిని బలవంతంగా మతం మార్చారు. కాశ్మీర్ పండిట్లను ఊచకోతకోసి,మతం మార్చి నానాహింసలు పెట్టిన ఘటనలు కోకొల్లలు. ఇన్ని ఘోరాలు జరిగినా ఏనాడు పట్టించుకోని ప్రభుత్వాలు రాజ్యం ఏలాయి. ఓ పత్రికా సంపాదకుడిని, సైనికుడిని హత్య చేయడం చూస్తే ప్రభుత్వం నిర్లిప్తంగా ఉందనే గమనించాలి. పాక్ అనుకూలతను జీర్ణించుకున్న మెహబూబా ముఫ్తీ పరోక్షంగా ఉగ్రవాదుల చర్యలు సమర్థిస్తూ వచ్చారు. అక్కడ వారి ఏరివేతను కర్రపెత్తనంగా చెప్పుకొచ్చారు. మొత్తంగా వ్యవహారం చేయిదాటడంతో చేసేది లేక బిజెపి ప్రభుత్వం నుంచి బయటపడడం, గవర్నర్ పాలన విధించడం,370 అధికరణను రద్దు చేయడం వంటి చర్యలు అనివార్యంగా మారాయి. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కశ్మీర్ విధానంపై విమర్శలు చేస్తున్న గులాం నబీ ఆజాద్, లెఫ్ట్ పార్టీలు, కాంగ్రెస్ తదితర పార్టీలు ఇంతకాలం రావణకాష్టం రగిల్చిన విషయాన్ని మర్చి పోరాదు. కశ్మీర్ సమస్య ఈనాటిది కాదని, ఎప్పటి నుంచో ఉందని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. కశ్మీర్‌లోయలో శాంతి, అభివృద్ధికి భాజపా చేసినంతగా గతంలో ఏ ప్రభుత్వం కూడా చేసి ఉండదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం అక్కడ అశాంతిని రాజేస్తోంది. కాల్పుల విరమణ నిర్ణయం తీసుకుంటే దానిని కూడా పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. పాకిస్థాన్ నుంచి చొరబడే ఉగ్రవాదులను మట్టుబెట్టకుండా భద్రతా బలగాలను ఎప్పుడూ విశ్రమించలేదు. తీవ్రవాద నిరోధంపై పాకిస్థాన్ సుముఖంగా ఉంటే ఆ దేశంతోనూ మాట్లాడతామని భారత్ పదేపదే చెబుతూనే ఉంది. అయితే తొలుత ఆ దేశం తన గడ్డపై నుంచి వస్తున్న ఉగ్రవాద సమస్యను పరిష్కరించాల్సి ఉంది. కాశ్మీర్ భారత దేశానికి మణి మకుటం లాంటిది. అలాంటి రాష్ట్రం తీవ్రవాద సమస్యల్లో చిక్కుకోవడం దేశానికి ఎప్పటికీ మంచిది కాదు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కావాలనే తీవ్రావాద శక్తుల విజృంభించి కాశ్మీర్‌లోయను రక్తమోడేలా నిరంతరం శ్రమిస్తూ వచ్చాయి. 370 రద్దును కేంద్రప్రభుత్వం ప్రకటించగానే పరిస్థితి మెరుగుపడుతుందని, తుపాకుల మోత ఆగిపోతుందని ఆశించలేం. అందుకు ఎంతో కసరత్తు చేయాల్సిఉంది. ఇంతకాలం ఉగ్రవాద ప్రేరేపిత మత ఛాందసులు మరింతగా సమస్యను ఎగదోశారు. కాశ్మీర్ అగ్నిగుండంగా మారేలా చేశారు. మతం పేరుతో అక్కడ హింసను రాజేస్తున్నారు. ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ఇద్దరు కీలక వ్యక్తులను పొట్టన పెట్టుకున్నారు. తుపాకీ నీడలో బిక్కుబిక్కుమంటూ గడిపే పరిస్థితి ఏర్పడడానికి పాక్ గడ్డమీది నుంచి ఉగ్రవాదులను తయారు చేసి ఎగదోయడమే కారణమని వేరుగా చెప్పక్కరలేదు. కేంద్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలతో శాంతికి అవకాశం ఏర్పడినప్పుడల్లా పాక్ రంగప్రవేశం చేస్తోంది. మోడీ ప్రభుత్వం అనుసరించిన ఉగ్రవాద ఏరివేత విధానాల మూలంగా సరిహద్దును ఆనుకుని ఉన్న ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్న పాక్ నేరుగా పౌరులు, భద్రతా జవాన్లపై కాల్పులు జరుపుతూ వస్తోంది. దీంతో మనవైపు నుంచి ఎక్కువగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. కాశ్మీర్‌లో నిరసనలు, వేర్పాటువాదుల డిమాండ్లు పాక్ ప్రేరేపితమైనవేనని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. రెండు వైపులా ఉన్న వేర్పాటువాద, మత ఛాందసవాద సంస్థలు ఘర్షణలను రెచ్చగొట్టి కాశ్మీర్‌ను రావణ కాష్టంలా మార్చుతున్నాయి. సర్జికల్ దాడులతో సీమాంతర ఉగ్రవాదం పీచమణిచి వేయడంతో తట్టుకోలేని పాక్ కొద్ది రోజులకే బిఎస్‌ఎఫ్ క్యాంపుపైన, అటు పిమ్మట సంజ్వాన్ ఆర్మీ క్యాంపు, జమ్మూలోని సిఆర్‌పిఎఫ్ క్యాంపులపైనా ఉగ్రవాద దాడులు చేయించింది. పాకిస్తాన్‌తో చర్చలేవు అని మోడీ ప్రభుత్వం ఖరాఖండిగా ప్రకటించిన తరువాతనే కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడులు పెరిగాయి. కాశ్మీర్‌ను అడ్డుపెట్టుకుని కేవలం శాంతి భద్రతల సమస్యగా మార్చాలని పాక్ కుట్రలు పన్నుతూనే ఉంది. కాశ్మీరీయుల స్వయంప్రతిపత్తికి భరోసా పేరుతో అక్కడ కల్పించిన ఆర్టికల్ 370 ఇప్పుడు దేశానికి గుదిబండగా మారడంతో ఇక కేంద్రం దానిని రద్దుచేసేందుకు నిర్ణయించక తప్పలేదు. పాక్‌తో చర్చలకు సిద్ధంగా ఉన్నా నిజాయితీ లేని, నిలకడలేని పాక్ నాయకత్వం ఎప్పటికప్పుడు ఉగ్రవాదులకు దాసోహం అంటోంది. కాశ్మీర్ విషయంలో దేశంలోని రాజకీయా పార్టీలది వింతవైఖరిగా ఉంది. దేశంలో పాక్ చిచ్చు పెడుతుంటే మోడీ ప్రభుత్వాన్ని విమర్శించడం ద్వారా చలికాచుకునే యత్నాలు చేస్తున్నాయి. ఇది ఎంతమాత్రం అంగీకారయోగ్యం కాదు.

## వేములవాడ వార్తలు

# సకాలంలో అభివృద్ధి పనుల పూర్తి చేయాలని



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 6 (నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేయాలని కలెక్టర్ కృష్ణభాస్కర్ ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాసమస్యల పరిష్కారంలో సంబంధిత శాఖల అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యాక్రమాల ప్రగతిని సమీక్షించారు. పనులు నిర్దేశించిన సమయంలో పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. గత వారం రోజులుగా జిల్లాలో వర్షాలు కురిసినందున హరితహారం కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలన్నారు. జలశక్తి అభియాన్, స్వచ్ఛదర్పన్‌లో జిల్లాను ముందంజలో నిలిపేలా కృషిచేయాలని డీఆర్‌డీవోకు సూచించారు. ప్రజావాణిలో ప్రజల నుంచి 565 ఫిర్యాదులు అందగా 112 రెండు పడక గదుల నిర్మాణానికి, 65 రెవెన్యూకు సంబంధించిన సమస్యలు, 387 ఆసరా పింఛన్లతో పాటు ఇతర సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి.

### వేడుకలు ఘనంగా నిర్వహించాలి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కృష్ణభాస్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో వేడుకలను నిర్వహిస్తామని రహదారులు, భవనాల శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా వాటర్‌ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. పురపాలకసంఘం ఆధ్వర్యంలో శానిటేషన్, తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటు చూసుకోవాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలని డీఈవోను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖీమ్యానాయక్, ఆర్డీవో శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో గౌతంరెడ్డి, , డీఆర్‌డీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని మైనింగ్, రెవెన్యూ, పోలీస్‌శాఖల అధికారులను కలెక్టర్ కృష్ణభాస్కర్ ఆదేశించారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. రామగుండం పీసీబీ కార్యనిర్వాహక ఇంజనీరు కె.రవిదాస్ సమావేశం ఎజెండా వివరాలు, పర్యావరణ పరిరక్షణకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు, ప్రభుత్వ మార్గదర్శకాలను వివరించారు. మానేరు నక్కవాగులో జరుగుతున్న ఇసుక రవాణాను అరికట్టాలని, అనుమతిలేని ఇసుక డంపులను గుర్తించి సదరు ఇసుకను టీఎస్‌ఎండీసీ స్వాధీనపరచుకోవాలన్నారు. ఘన, ద్రవ వ్యర్థాల సమర్థ నిర్వహణకు మున్సిపాలిటీలు, గ్రామాలు ప్రత్యేక చొరవచూపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయసేవా సంస్థ ప్రతినిధి ఎస్.మాధవి, మైనింగ్ ఏడీ సైదులు, తహసీల్దార్లు అంజన్న, రామిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### రద్దుతో కాశ్మీర్ సమస్య పరిస్కారం కాదు: కోదండరామ్

హైదరాబాద్,ఆగస్ట్6(ఆర్‌ఎన్‌ఎ): ఆర్టికల్ 370 ఏ విధంగా సమస్యగా మారిందో కేంద్రం వివరించలేదని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం పేర్కొన్నారు. దానినిరద్దుచేసేద ముందు కారణాలు వివరించి ఉంటే బాగుండేదన్నారు. రద్దుపై ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఆర్టికల్ 370 రద్దు సమస్యకు పరిష్కారం కాదన్నారు. ఆర్టికల్ 370 రద్దు మరో సమస్యగా మారకుండా చూడాలన్నారు. నిన్న.. ఈ రోజు.. రేపు.. కశ్మీర్ సమస్య అలాగే ఉంటోందన్నారు. ఆర్టికల్ 370 రద్దుతో పెనుమార్పులు వస్తాయనుకుంటే కల మాత్రమేనన్నారు. తెలంగాణ అనుభవాల నుంచి కేంద్రం పాఠాలు నేర్చుకోవాలని.. కశ్మీర్ సమస్యకు కేంద్రం శాశ్వత పరిష్కారం చూపుతోందని ఆశిస్తున్నామని కోదండరాం పేర్కొన్నారు.

# 370 రద్దుతో దీర్ఘకాలిక ప్రయోజనాలు మిన్న

### రానున్న కాలంలో పారిశ్రామికంగా అభివృద్ధి
### పెరగనున్న కాశ్మీర్ పర్యటకం

న్యూఢిల్లీ,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): కాశ్మీర్‌లో ఈ 370 అధికరణం రద్దు వల్ల తక్షణ ప్రయోజనాల కంటే దీర్ఘకాల ప్రయోజనాలే ఎక్కువ. ప్రధానంగా పారిశ్రామికంగా కాశ్మీర్ బాగా అభివృద్ధి చెందగలదు. అలాగే పర్యాటకం మరింతగా వికసించే అవకాశాలు ఉన్నాయి. ప్రపంచ పర్యాటకలు స్వేచ్ఛగా రాగలగుతారు. ప్రకృతి అందాలకు నెలవైన కాశ్మీర్‌లో పర్యాటకంగా బాగా వృద్ధి చెందే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇతర దేశాల్లో లేని అనేక ప్రాంతాలు ఇక్కడ ఉన్నాయి. వీటిని సందర్శించాలన్న ఉత్సుకత పర్యాటకల్లో ఉంది. ఇంతకాలం ఉగ్రచర్యల కారణంగా అక్కడ అవకాశాలు తగ్గాయి. తాజా చర్యల కారణంగా స్థానిక ప్రజలు బాగా లబ్ది పొందుతారు.అలాగే 370పై రాజకీయ ఉద్వేగమే ప్రధానమైంది. ఈ ఉద్వేగ బంధాన్ని తగ్గించటం మీద కశ్మీర్‌లో భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. కశ్మీరేతరులు 370 రద్దును సాహసోపేత చర్యగానే భావించ వచ్చు. కశ్మీర్ ప్రజలు తమకు స్వయంప్రతిపత్తి, ప్రత్యేకహోదా ఉందనుకుంటే అది లేకుండా పోయిందన్న బాధలో ఉంటారు. తీవ్రవాదుల దుశ్చర్యలతో భద్రతాదళాలు, పౌరులు ప్రాణాలు కోల్పోవటం, పన్ను రూపంలో తాము చెల్లించిన వేలకోట్ల రూపాయలను కశ్మీర్‌లోనే ఖర్చుపెట్టాల్సి రావటం వంటివి దేశ ప్రజల్లో కశ్మీర్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోకూడదనే భావనలకు కారణమైనాయి. 370 అధికరణం రద్దుపై కాంగ్రెస్ తదితర రాజకీయపార్టీలు ఏకాభిప్రాయం ప్రకటించకుండా రాజకీయం చేయడం అన్నది చరిత్ర క్షమించదు.

కశ్మీర్ విలీనం, అధికరణ 370ని రాజ్యాంగంలో చేర్చటం, రాష్ట్రానికి ప్రత్యేక రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు లాంటి కీలక పరిణామాలన్నీ గతంలో చాలా వరకూ ఏకాభిప్రాయం మేరకే జరిగాయి. అయితే, పాక్ ప్రేరిపిత గిరిజన దాడులతో గత్యంతరం లేని పరిస్థితుల్లో జమ్మూ-కశ్మీర్‌ని భారత్‌లో విలీనానికి నాటి మహారాజు అంగీకరించారు. 370 అధికరణం రద్దుకోసం జనసంఘ్ రోజుల నుంచి బీజేపీ నేతలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. జమ్మూ-కశ్మీర్‌ని మూడు భాగాలుగా విడగొట్టాలన్న వాదన కూడా ఎన్నోసార్లు వినిపించింది. అందుకే తాజా నిర్ణయం అసాధారణంగా చూడాలి. సుదీర్ఘ చర్చ తర్వాత రాజ్యసభ వాటికి ఆమోదం తెలిపింది. ప్రభుత్వ చర్యపై కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ, వామపక్షాలు తదితర పార్టీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశాయి. కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయాలు అధికార భాజపా, ఆ పార్టీ మద్దతుదారుల్లో ఎనలేని ఉత్సాహాన్ని నింపాయి. సహజంగానే జమ్మూ-కశ్మీర్‌లో ప్రధాన రాజకీయ పార్టీలైన పీడీపీ, నేషనల్ కాన్ఫరెన్స్‌లు తీవ్రస్థాయిలో మండిపడ్డాయి. రాష్ట్రంలో అగ్ర నాయకులను ఆదివారం అర్ధరాత్రి గృహ నిర్బంధంలో ఉంచిన ప్రభుత్వం సోమవారం రాత్రి వారిని అరెస్టు చేసింది. 370పై తాజా నిర్ణయం నేపథ్యంలో దేశవ్యాప్తంగా అప్రమత్తత ప్రకటించారు. మరోవక్క కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు ప్రపంచం మొత్తానికీ తెలిసినప్పటికీ జమ్మూకశ్మీర్ ప్రజల్లో ఎక్కువ మందికి ఈ వార్త చెవినపడలేదు. మొబైల్, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడమే ఇందుకు కారణం. అయితే ఇకనుంచి కాశ్మీర్‌లో శాంతి స్థాపనకు చర్యలకు ఉపక్రమించాల్సి ఉంటుంది.

## 370 ఆర్టికల్ రద్దుచేయడం స్వాగతించాలి

### ఇది బిజెపి మూలసిద్దాంతాల్లో ఒకటి
### ప్రధాని మోడీ, అమిత్ షాలకు అద్వానీ,జోషీల అభినందన

న్యూఢిల్లీ,ఆగస్ట్6 (ఆర్ఎన్ఎ): జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేయడంపై బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వాణీ హర్షం వ్యక్తం చేశారు. ఆర్టికల్ 370ని రద్దు చేయడాన్ని సాహసోపేత నిర్ణయంగా వర్ణించారు. ఈ సందర్భంగా అద్వాణీ మాట్లాడుతూ.. 'జాతీయ సమగ్రత బలోపేతం దిశగా ఇదో గొప్ప ముందడుగు. ఆర్టికల్ 370 రద్దు బీజేపీ ప్రధాన భావజాలాల్లో ఒకటి. జనసంఘ్ రోజుల నుంచే ఈ ప్రతిపాదన ఉంద'ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఆయన అద్వాణీ అభినందనలు తెలిపారు. జమ్ముకశ్మీర్, లడఖ్‌లో శాంతి, సుఖ సంతోషాల స్థాపనలో ఈ నిర్ణయం కీలకంగా మారనుందని అద్వాణీ వ్యాఖ్యానించారు.జాతీయ సమగ్రతను కాపాడేందుకు తీసుకున్న బలమైన నిర్ణయమం అని అద్వానీ అన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేయాలన్నది బీజేపీ సిద్ధాంతం అని తెలిపారు. జన్ సంఘ్ నుంచే ఈ సిద్దాంతం ఉత్పన్నమైందన్నారు. చరిత్రాత్మ నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలకు కంగ్రాట్స్ చెబుతున్నట్లు సీనియర్ నేత మురళీమనోహర్ జోషి తెలిపారు,. జమ్మూకశ్మీర్‌తో పాటు లడాఖ్‌లో శాంతి, సామరస్యం వెల్లువిరున్తుందని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఓ దేశానికి సింగిల్ ఐడెంటీ ఉండాలని బీజేపీ నేత జోషి తెలిపారు. దేశంలో ఓ ప్రాంతాన్ని విజిట్ చేసేందుకు పాస్‌పోర్ట్, పర్మిషన్ అవసరం రాకూడదన్నారు.

# కశ్మీర్‌ను విభజిస్తారని ఊహించలేదు

### కలలో కూడా ఇలా జరుగుతుందనుకోలే
### రాజ్యసభలో ప్రభుత్వ తీరును తప్పుపట్టిన ఆజాద్

న్యూఢిల్లీ,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): కశ్మీర్‌ను విభజిస్తారని కలలో కూడా ఊహించలేదని కశ్మీర్ మాజీ సీఎం,రాజ్యసభలో విపక్షనేత గులాంనబీ ఆజాద్ వ్యాఖ్యానించారు. కశ్మీర్ విభజనను ఖండిస్తున్నామని ప్రకటించారు. రాజ్యాంగాన్ని బీజేపీ ఖూనీ చేసిందని ఆయన ఆరోపించారు. మెజార్టీ ఉందని బీజేపీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని, ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. ఓట్ల కోసమే చేస్తున్న రాజకీయాలను సహించేది లేదని ఆజాద్ హెచ్చరించారు. జమ్మూకశ్మీర్‌ను సంక్షోభంలోకి నెట్టేలా మోదీ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మండిపడ్డారు. జమ్మూకశ్మీర్‌ను నాశనం చేసేందుకు బీజేపీ కంకణం కట్టుకుందని, కశ్మీరీలు తమ ప్రత్యేకతను కోల్పోయారని ఆజాద్ వాపోయారు. విభజనతో కశ్మీరీలకు ఎలాంటి ప్రయోజనం లేదని తొచిపుచ్చారు. విభజన వల్ల లడఖ్ ప్రజల కష్టాలు పెరుగుతాయని, జమ్మూకశ్మీర్‌లో అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కశ్మీరీలపై కేంద్రమంత్రి అమిత్‌షా అణుబాంబు పేల్చారని, ఇలాంటి ముఖ్యమైన బిల్లులను ఒకేరోజు ప్రవేశపెట్టడం.. ఆమోదించడం పార్లమెంట్ చరిత్రలో జరగలేదన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వానికి ఇంత హడావుడి ఎందుకని ప్రశ్నించారు. వారం రోజులుగా కావాలనే కేంద్రం ఉద్రిక్తతలు సృష్టించిందని, టూరిస్టులను బలవంతంగా స్వస్థలాలకు పంపారని దుయ్యబట్టారు. కార్మికులను కూడా వెళ్లగొట్టారని మండిపడ్డారు. కేంద్రం నిర్ణయంతో దేశ చిత్రపటం ఏమైనా మారిందా అని మరోసారి ప్రశ్నించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో చైనా బలగాలు తిష్టవేశాయని, చైనా బలగాలపై దాడి చేసే ధైర్యం చేస్తారా ప్రశ్నించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని సగభాగం చైనాలో ఉందని, చైనా నుంచి ఆ భూభాగాన్ని స్వాధీనం చేసుకుంటారా ఆయన కేంద్రంపై ప్రశ్నలు సధించారు. తమ మాతృభూమిగా పాకిస్తాన్‌ను కశ్మీర్‌లు ఎన్నడూ భావించలేదని, పాకిస్తాన్‌పై కోపాన్ని కశ్మీర్ ప్రజలపై చూపడం సరికాదని ఆజాద్ హితవుపలికారు.

# కోరుకున్న తెలంగాణ కోసమే మా పోరాటం

### మాకు ఎవరిపైనా వ్యక్తిగత వ్యతిరేకత లేదు
### ప్రశ్నించడం, పోరాడడం ఉద్యమంలో భాగం: కోదండరామ్

హైదరాబాద్,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుతో ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని భావించామని, కానీ అవి నెరవేరకపోగా మరింత దారుణంగా పరిస్థితులు తయారయ్యాయని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. తెలంగాణ ఏర్పాటు ఆకాంక్షలునెరవేరడం లేదని, పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. అందుకే తమతో కలసివచ్చే అన్నిపార్టీలను కలుపుకుని ముందుకు వెళుతున్నామని, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటున్నామని అన్నారు. తెలంగాణ ఏర్పడితే ఏటా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తారని, అదేవిధంగా వ్యవసాయం, పాడి పరిశ్రమను ప్రోత్సహిస్తారని భావించామని, కానీ పరిస్థితులు యధాతథంగా ఉన్నాయని అన్నారు. జిల్లాల అభివృద్ధి విస్మరించడం మంచిది కాదని తెలిపారు. కొత్తగా ఏర్పడ్డ జిల్లాలతో పాటు ఉద్యోగ నియామకాలుచేయాల్సిఉన్నా అలా జరగలేదన్నారు. పార్టీ ఫిరాయింపులు, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తుమన్నారు. తెలంగాణ రాజకీయ ఐకాస రాజకీయ పార్టీగా రూపాంతరం చెందిన తరవాత మరింత బలంగా ప్రజల పక్షాన పోరాడుతున్నామని అన్నారు. తెలంగాణలో ప్రస్తుత రాజకీయాలు బాగోలేవని… మెరుగైన రాజకీయాల్ని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాలు, విలువల వ్యక్తీకరణ కోసం వేం ప్రయత్నం చేస్తునే ఉంటామని అన్నారు. ఆ విలువలతో కూడిన రాజకీయాలపై మనకు స్పష్టత ఉంటే ప్రత్యామ్నాయ రాజకీయాలు వస్తాయి. మన ఆలోచనలకు ఒక భూమికను, చట్రాన్ని ఏర్పాటు చేస్తాయి. మెరుగైన రాజకీయాల కోసం మన ప్రయత్నాన్ని మాత్రం ఆపొద్దన్న సంకల్పంతోనే ముందుకు సాగుతున్నామని అన్నారు. అందరితో కలసి… అవసరమైతే జాతీయస్థాయి నేతలతో కూడా కలసి వారి సలహాలు సూచనలు తీసుకుంటూ ముందుకు సాగుతామని కోదండరాం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డా… ఇది ప్రజలు కోరుకున్న తెలంగాణలా కన్పించటం లేదని వ్యాఖ్యానించారు. కొత్త రాష్ట్రాల ఏర్పాటులో తెలంగాణ విలక్షణమైంది. ప్రజల కన్నీళ్ళు, రక్తం, స్వేదం, త్యాగాల ఫలితమిది. ఈ తాత్కాలిక వైఫల్యానికి కారణం రాజకీయం. అందుకే తెలంగాణ కోసం అహరహం శ్రమించిన తాము మళ్లీ ప్రజల ఆకాంక్షల కోసం పోరుబాట పట్టామని అన్నారు. పాత పార్టీల మాదిరిగా కాకుండా కొత్త ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాన్ని, సమస్యల పరిష్కారాన్ని చూపెడుతూ రావాలని భావిస్తున్నామని అన్నారు. ప్రస్తుత రాష్ట్ర రాజకీయాల్లోని అవినీతి, ఫిరాయింపులు, ఆశ్రిత పక్షపాతాల్ని తొలగించాల్సి ఉందన్నారు. ఉద్యోగులు, నిరుద్యోగులకు స్థానిక రిజర్వేషన్లు సమాన అవకాశాలు కల్పిస్తాయని కోదండరాం పేర్కొన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజల పోరాటాలతో స్వ రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పారు. ఏ ఆశయాల కోసం ఉద్యమించామో అవి నెరవేర్చుకోవడానికి ప్రస్తుతం ప్రయాణం కొనసాగించాల్సి ఉందన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఆదివాసీ, గిరిజనులు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకంజలో ఉన్నారన్నారు. ఉద్యోగం వస్తే కుటుంబం మొత్తానికి ఎంతో ధైర్యం ఉంటుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని అవకాశాలు కోల్పోయామని, కష్టపడి తెచ్చుకున్న తెలంగాణలో అన్యాయం జరిగితే సహించలేక పోతున్నామని అన్నారు. ప్రభుత్వంపై తాము యుద్ధం ప్రకటించలేదని, విజ్ఞప్తులు మాత్రమే చేస్తున్నామని చెప్పారు. దానికే ప్రభుత్వం హడలిపోయి, ఉమ్మడి రాష్ట్రంలో లేని అణచివేతను ప్రయోగిస్తోందని కోదండరామ్ చెప్పారు. ఉపాధి కల్పనకు ఉద్యమం సమయంలో ప్రకటించినంత మేర కృషి జరగడం లేదని కోదండరావ్ అభిప్రాయపడ్డారు.

# ఇది ఒక చారిత్రక ఘట్టమన్న బాలీవుడ్

### మోడీ సర్కార్‌కు అభినందనలు
### సాహసోపేత నిర్ణయమని అభినందన

న్యూఢిల్లీ,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ భాజపా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బాలీవుడ్ స్పందించింది. పలువురు సినీ ప్రముఖులు ఇది మోదీ ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయమని అభివర్ణించారు. ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు మాధుర్ భండార్కర్ ఇది ఒక చారిత్రక ఘట్టం అని ట్విటర్ ద్వారా పేర్కొన్నారు. ఇది మోదీ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయమని కొనియాడారు. ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రముఖ నటుడు వివేక్ ఓబ్రాయ్ ప్రశంసించారు. దేశ సమైక్యత కోసం అమరులైన వారికిఇదొక గొప్ప నివాళిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలకు ధన్యవాదాలు తెలిపారు. బాలీవుడ్ నటి కంగనా రనౌత్ జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడాన్ని స్వాగతించారు. దేశాన్ని ఉగ్రవాద రహితంగా చేసే దిశగా తీసుకున్న ఈ నిర్ణయం చరిత్రాత్మక ఘట్టమని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ ఇలాంటి సాహసోపేత నిర్ణయాన్ని తీసుకోవడంలో విజయం సాధించారని, ఆయన సత్తా గల నాయకుడని అన్నారు. ఈ సందర్భంగా ఆమె జమ్మూకశ్మీర్‌తో పాటు దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పరేశ్ రావల్ స్పందిస్తూ.. ఈ రోజు భారతమాతకు నిజంగా పూర్తి స్వాతంత్య్రం వచ్చిందని అభివర్ణించారు. ప్రముఖ నటి గుల్ పనాగ్ ఆర్టికల్ 370పై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు. ఆర్టికల్ 370 రద్దు అనేది సాహసోపేత నిర్ణయమని పేర్కొంటూ.. మోదీ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో కశ్మీర్ మంచి అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు. ప్రముఖ నటి దియా మిర్జా కశ్మీర్ సమస్యపై ఆర్టికల్ 370ని రద్దు చేయడానికి మద్దతు ఇస్తున్నట్లు తాజాగా ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. భవిష్యత్తులో జమ్మూకశ్మీర్ ప్రజలు అభివృద్ధి చెందుతూ శాంతి, శ్రేయస్సును కలిగి ఉండాలని అన్నారు.

కశ్మీర్ సమస్య పరిష్కారం ప్రారంభం

కశ్మీర్ లోయలో నెలకొన్న పరిణామాలపై ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ స్పందించారు. కశ్మీర్ పరిష్కారం ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు. భారీ ఎత్తున భద్రతా దళాలను మోహరించడం, పర్యాటకులు, యాత్రికులు రాష్ట్రం విడిచి వెళ్లిపోవాలంటూ ప్రభుత్వం ఆదేశించడంతో జమ్మూ కశ్మీర్‌లో ఎన్నడూ లేనంతగా అస్థిర వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో అనుపమ్ ఖేర్ ట్విటర్లో స్పందిస్తూ.. కశ్మీర్ పరిష్కారం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. కశ్మీర్ పండిట్ అయిన ఖేర్… ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ ప్రభుత్వాలకు పలు సందర్భాల్లో మద్దతుగా నిలిచారు. ఆయన సతీమణి కిరణ్ ఖేర్ ప్రస్తుతం బీజేపీ పార్లమెంటు సభ్యురాలిగా కొనసాగుతున్నారు. కశ్మీర్ లోయలో జరుగుతున్న పరిణామాలపైనా ఆయన తరచూ తన గళం వినిపిస్తూ వస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తున్న ఆర్టికల్ 370ని రద్దు చేస్తే కశ్మీర్ లోయకు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన గతంలో పేర్కొన్నట్టు వార్తలు వచ్చాయి. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులతో ముప్పు ఉందంటూ జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం అర్ధాంతరంగా అమర్‌నాథ్ యాత్రను నిలిపివేసి యాత్రికులు, టూరిస్టులను పంపివేయడంతో… ఒక్కసారిగా లోయలో ఉత్కంఠ నెలకొన్న సంగతి తెలిసిందే.

## దొంగిలించిన కారును పట్టుకున్న పోలీసులు

న్యూఢిల్లీ,ఆగస్ట్6 (ఆర్ఎన్ఎ): ఓలా కారును అపహరించిన 40 నిమిషాల్లో ఆ కారును పట్టుకున్న సంఘటన ఢిల్లీలోని ఈకోటెక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాత్రి 1:35 గంటలకు ఈకోటెక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డిపార్క్ సమీపంలో పార్కింగ్ చేసిన స్విఫ్ట్ డిజైర్ ఓలా కారును ఇద్దరు దొంగలు అపహరించారు. వెంటనే డ్రైవర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కారు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సురాజ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాటా ప్రాంతానికి కారు వెళ్తుండగా 2:15 గంటలకు పట్టుకున్నామని స్థానిక ఎస్పీ వైభవ్ కృష్ణ తెలిపారు. తరుణ్ గౌతమ్ అనే దొంగ కారును వదిలి తప్పించుకోబోతుంటే పోలీసులు కాల్పులు జరపడంతో గాయపడ్డాడు. వెంటనే గౌతమ్‌ను ఆస్పత్రికి తరలించారు. మరో దొంగ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. తరుణ్ గౌతమ్ పై గతంలో మర్డర్, లూటీలు, క్రిమినల్ కేసులున్నాయని పోలీసులు వివరించారు.

# దేశప్రజలకు సంతోషమైన రోజు

### ఆర్టికల్ 370 రద్దుపై ఎమ్మెల్యే రాజాసింగ్
### తదుపరి లక్ష్యం ఆయోధ్యే అని వెల్లడి
### కాశ్మీర్ వ్యవహారాలు బిజెపి ధృడిచిత్తానికి నిదర్శనమన్న ప్రేమేందర్

హైదరాబాద్,ఆగస్ట్6 (ఆర్ఎన్ఎ): ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై దేశ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. ఇదో చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. సోమవారం ఇక్కడ మీడియాతో మాట్లాడిన రాజాసింగ్.. 370 ఆర్టికల్‌ను రద్దు చేస్తూ కేంద్రం చేసిన ప్రకటనపై స్పందించారు. ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. నేటి నుంచి కశ్మీర్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తామని అన్నారు. ఇష్టం లేకపోయినా 370 ఆర్టికల్ రద్దును అందరూ ఖచ్చితంగా అంగీకరించాల్సిందేనని అన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన ట్రిపుల్ తలాక్ చట్టంతో ముస్లింలు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాజాసింగ్ చెప్పుకొచ్చారు. బీజేపీ తర్వాతి టార్గెట్ అయోధ్యలో రామమందిర నిర్మాణమేనని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల కంటే ముందే రామాలయాన్ని నిర్మించి తీరుతామన్నారు. కాశీలో శివాలయం, మధురలో శ్రీకృష్ణుడి గుడిని నిర్మిస్తామన్నారు. బీజేపీ హిందువుల పార్టీ అని, హిందూ ధర్మాన్ని కాపాడటమే తమ లక్ష్యం అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ తీరు వలనే భారతదేశానికి కశ్మీర్ సమస్య ఉత్పన్నమైందన్నారు. ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్: జమ్మూ కశ్మీర్‌కు సంబంధించి కేంద్రం సోమవారం రాజ్యసభలో ప్రవేశ పెట్టిన బిల్లును వ్యతిరేకించేవారు.. ప్రజల అభిప్రాయం తీసుకోవడం అంటే ఏమిటో చెప్పాలని తెలంగాణ బీజేపీ నేత ప్రేమేందర్ రెడ్డి అన్నారు. బిల్లుపై స్పందించిన ఆయన 70 ఏళ్ల నుంచి ప్రజల అభిప్రాయం తీసుకుంటునే ఉన్నారని, ఇవాళ కేంద్రం తీసుకున్న నిర్ణయం దేశ సమైక్యత కోసమని, దేశాన్ని మొత్తంగా ఒకటిగా ఉంచడం కోసమని అన్నారు. ఇది చాలా వ్యూహాత్మకతమైన నిర్ణయమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం ఉందికాబట్టే బిల్లుపై అన్ని పార్టీల నేతలు పార్లమెంట్‌లో చర్చజరుపుతున్నారని అన్నారు. అక్కడ తీవ్రవాదం నిరంతరం కొనసాగుతోందని.. దాన్ని రూపుమాపడం, జమ్మూకశ్మీర్ అభివృద్ధి చెందడం, యువతకు ఉద్యోగాలు రావడం కోసమే బీజేపీ ఈ నిర్ణయం తీసుకుందని ప్రేమేందర్ రెడ్డి స్పష్టం చేశారు. కొంతమంది ఓటు బ్యాంక్ రాజకీయలు చేస్తున్నారని, తమకు అలాంటి రాజకీయాలు అవసరం లేదని ప్రేమేందర్ రెడ్డి అన్నారు. దేశం, ఐకమత్యం అనేదే ముఖ్యమని ఆయన అన్నారు. ఆ ఉద్దేశంతోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని, ఇది చాలా సముచితమైన నిర్ణయమని, ఈ బిల్లుకు దేశ ప్రజలు, అనేక పార్టీలు మద్దతు తెలుపుతున్నాయన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు ఇటువంటి నిర్ణయాన్ని స్వాగతించాలన్నారు. తీవ్రవాద భావాలు ఉన్న కొద్దిమంది తప్పితే మిగిలిన అందరూ సమర్థిస్తున్నారని ప్రేమేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# గోల్కొండ కోటలోనే పంద్రాగస్ట్ వేడుకలు

### ఏర్పాట్లపై సమీక్షించిన సిఎస్
### పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు

హైదరాబాద్,ఆగస్ట్6 (ఆంఎన్ఎ): గోల్కొండ కోటలో ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషి అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పోలీస్, ఆర్ అండ్ బి, జీహెచ్ఎంసీ, మెట్రోవాటర్ వర్క్స్, వైద్య, విద్య, హార్టీకల్చర్, ÷ర్, ఆర్కియాలజీ, సాంస్కృతిక శాఖ ప్రింటింగ్, రాష్ట్ర రోడ్డు రవాణా నన్ద, సమాచార పౌర సంబంధాల శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. అన్ని శాఖల అధికారులు ఇండిపెండెన్స్ డే వేడుకలను పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్.. పెరేడ్ గ్రౌండ్స్ లో ఉదయం వీరుల సైనిక్ స్మారక్ వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తారు. అనంతరం గోల్కొండ కోటలో జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తారని చెప్పారు. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులు ఎస్కే జోషి సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజ్ భవన్, సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, చార్మినార్, గన్ పార్క్, క్లాక్ టవర్ తదితర ప్రాంతాల్లో విద్యుద్దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. వేడుకల రోజు భారీ బందోబస్తు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా అందించాలనన్నారు. బ్యారికేడింగ్, మంచినీటి సరఫరా, గోల్కొండకు వెళ్ళే మార్గాలలో సైన్ బోర్డులు, పరిసరాల శుభ్రత, మొబైల్ టాయిలెట్స్, ఆర్టీసీ ద్వారా ప్రత్యేకంగా మినీ బస్సులు ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కళాకారులతో కళాప్రదర్శనలు ఉంటాయన్న సీఎస్.. సమాచార శాఖ ద్వార లైవ్ కవరేజ్, ఎల్ఈడి స్క్రీన్స్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ తో పాటు తదితర వసులను చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అజయ్ మిశ్రా, అధర్ సిన్హా, జీహెచ్ఎంసీ కమిషనర్ దాన కిషోర్, డీజీపీ మహేందర్ రెడ్డి, సీపీ అంజనీ కుమార్, అడిషనల్ డీజీ జితేందర్, విద్యా శాఖ కార్యదర్శి జనార్దన్ రెడ్డి, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బి.వెంకటేశం, హైదరాబాద్ కలెక్టర్ మానిక్ రాజ్, ప్రొటోకాల్ డైరెక్టర్ అర్విందర్ సింగ్, విద్యాశాఖ కమిషనర్ విజయ కుమార్, టూరిజం ఎండీ దినకర్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాద బాధితులకు డికె అరుణ పరామర్శ

మహబూబ్‌నగర్,ఆగస్ట్6 (ఆర్ఎన్ఎ): మహబూబ్‌నగర్ జిల్లా రోడ్డు ప్రమాద బాధితులను బిజెపినేత,మాజీ మంత్రి డీకే అరుణ పరామర్శించారు. వారికి అండగా ఉంటామన్నారు. ఈ దర్ఘటనపట్ల ఆమె తీవ్రవిచారం వ్యక్తం చేశారు. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మిడ్జిల్ మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన 13 మంది రైతు కూలీలు మృతి చెందిన విషయం తెలిసిందే. నేడు బాధిత కుటుంబాలను పరామర్శించిన అరుణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఆదేశాల మేరకు వారికి ఆర్థిక సాయం అందించారు. తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అరుణ డిమాండ్ చేశారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబంలోని పిల్లలకు ఉచితంగా విద్య అందించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

# 370 రద్దు రాజ్యాంగ బద్ధమే

### సుప్రీం మాజీన్యాయమూర్తి గంగూలీ

న్యూఢిల్లీ,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేయడం రాజ్యాంగ వ్యతిరేకం కాదు అని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అశోక్ కుమార్ గంగూలీ తెలిపారు. కశ్మీర్‌కు 370 కింద ప్రత్యేక సదుపాయాలు కల్పించడం తాత్కాలికమే అని, అది ఎప్పటికీ కొనసాగదని ఆయన అన్నానరు. కేవలం కొన్ని రోజుల కోసం అమలు చేసిన ఆ ఆర్టికల్ ఎన్నేళ్లు కొనసాగుతుందని ఆయన ప్రశ్నించారు. అయితే ఇది ఎంత వరకు రాజకీయంగా గొప్ప నిర్ణయమో చెప్పలేనన్నారు. కానీ ఇది ఎన్నటికీ రాజ్యాంగవ్యతిరేకం కాదన్నారు. అయితే న్యాయ నిపుణులు మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఈ నిర్ణయాన్ని చరిత్రాత్మకమైదని ప్రకటించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు ఇదో పరిష్కారం అది కొందరన్నారు. మరికొందరు ఇది రాజకీయ తప్పిందమన్నారు. 370 ఆర్టికల్ రద్దు సంపూర్ణంగా చట్టపరమైనదని న్యాయ నిపుణుడు రాకేశ్ ద్వివేది తెలిపారు. ఆర్టికల్ రద్దుపై ఎటుంటి పిటిషన్లు చల్లవన్నారు.

## పార్లమెంట్ ముందు పిడిపి ఎంపిల నిరసన

న్యూఢిల్లీ,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): పార్లమెంట్ ఆవరణలో పిడిపి ఎంపిలు సోమవారం ఆందోళనకు దిగారు. జమ్ముకశ్మీర్‌కు చెందిన పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి) రాజ్యసభ సభ్యులు కశ్మీర్ పరిస్థితులపై తమ నిరసన తెలిపారు. ఎంపిలు నజీర్ అహ్మద్ లేయర్, మిర్ మహ్మద్ ఫయాజ్‌లు నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్ లో శాంతిభద్రతలకు కేంద్ర ప్రభుత్వం విఘాతం కలిగిస్తుందని వారు ధ్వజమెత్తారు. జమ్మూకశ్మీర్‌లో మోహరించిన ఆర్మీని తక్షణమే వెనక్కి రప్పించాలని వారు డిమాండ్ చేశారు. జమ్మూకశ్మీర్ ప్రజల జీవితాలతో చెలగాటమాడొద్దని వారు కేంద్రాన్ని కోరారు. తమ రాష్ట్రంలో పరిస్థితులు చేయిదాటితే కేంద్రమే బాధ్యత వహించాలని వారు స్పష్టం చేశారు.

# కృష్ణమ్మ పరవళ్లు..!

- ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరదనీరు
- జూరాల ప్రాజెక్టు 3.60లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- శ్రీశైలానికి పోటెత్తిన వరదప్రవాహం
- శ్రీశైలం ప్రస్తుత నీటిమట్టం 866.8 అడుగులు

కర్నూలు, ఆగస్టు 6 (ఆర్ ఎన్ఎ) : ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో భారీగా వరదనీరు దిగువ ప్రాంతాలైన తెలుగు రాష్ట్రాల్లోని ప్రాజెక్టుల్లోకి చేరుతుంది. ఇప్పటికే ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి



భారీగా వస్తున్న వరదనీటితో జూరాల నిండుకుండలా మారిం ది. ఆల్మట్టి నుంచి జూరాలకు 3.60లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో జూరాల నుంచి శ్రీశైలం జలాశ యానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం 3.0 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడు గులు కాగా.. ప్రస్తుతం 866.8 అడుగులుగా ఉంది. జలాశయ పూర్తి స్థాయి నీటిసామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటి నిల్వ 129.15గా నమోదైంది.

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 2400 క్యూసె క్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎడమగట్టు విద్యుత్ కేంద్రం ద్వారా 42,378 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. హంద్రీనీ వాకు 1,031 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరో రెండు రోజులు ఇదే ప్రవాహం కొనసాగినట్లయితే శ్రీశైలం జలాశ యం పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకునే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగువ మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం 2.60 లక్షల క్యూసెక్కుల ఇన్ఎ÷-లో ఉండగా.. 2.62 లక్షల క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. జూరాల పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటి నిల్వ 8.690 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.5 16 మీటర్లు కాగా..ప్రస్తుతం 318.040 మీటర్ల నీటిమట్టం నమోదైంది. మరోవైపు ఆల్మట్టికి జలాశయానికి కూడా వరద ప్రవాహం కొనసాగుతోంది. 3.60 లక్షల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

# రైతులకు అండగా సహకార సంఘ సేవలు

కాకినాడ,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): అనునిత్యం ప్రజలకు ఆహారాన్ని అందించేందుకు శ్రమించే రైతుల అభ్యున్నతికే సహకార సంఘాన్ని ఏర్పాటు చేశారని ఆలమూరు సొసైటీ చైర్మన్ ఉండమట్ల పట్టాభి రామయ్య (పట్టాభి మాస్టారు) పేర్కొన్నారు. సోమవారం ఉదయం మండలంలోని నర్సిపూడి సొసైటీకి చైర్మన్‌గా పట్టాభి రామయ్య, సభ్యులుగా మద్దూరి సుబ్రహ్మణ్య అచ్చన్న శాస్త్రి, గుత్తుల వెంకట రమణ లు త్రిసభ్య కమిటీ అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా సీఈవో కొండలరావు కమిటీతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా పట్టాభి మాస్టారు మాట్లాడుతూ.. వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా రైతు శ్రేయస్సుకు అను నిత్యం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం తన మీద ఉంచిన నమ్మకాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు శ్రమిస్తానన్నారు. ఇందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఏ చిన్న సమస్య ఉన్నా చేరవేసే మీడియా మిత్రుల సహకారంతో ముందుకు వెళతానన్నారు. తన పరిధిలో ఉన్న అన్నదాతలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సొసైటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇటీవల శిథిలావస్థకు చేరిన సహకార సంఘ భవన కార్యాలయాన్ని తొలగించి నూతన భవనము, గోడౌన్ల నిర్మాణం జరిగి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అన్నదాతలకు ఎరువుల కొరత లేకుండా చేసి వారి సంతృప్తే ధ్యేయంగా పని చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మోదుకూరు సొసైటీ చైర్మన్ గుణ్ణం రాంబాబు, వైసిపి సీనియర్ నేత లు చల్లా సుబ్రహ్మణ్యం, చల్లా పద్మ, ఎఎంసి మాజీ చైర్మన్ డి.స్వామి నాయుడు, మాజీ సర్పంచులు డి.పాప, గురుచంద్ర స్వరూప్ లు, సీఈఓ జి.కొండలరావు, సిబ్బంది, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు

# వరద బాధితులకు అండగా ఉంటాం



అమరావతి, ఆగస్టు 6: వరద బాధితులను పూర్తి స్థాయిలో ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. గోదావరి వరదల్లో చిక్కుకున్న గ్రామీణ ప్రాంత ప్రజలు అధైర్య పడవద్దని.. మూడు రోజుల్లో సాధారణ పరిస్థితులు నెలకొంటాయన్నారు. పునరావాస కేంద్రాల్లో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని నిర్వాసితులకు నిత్యావసరాలను తక్షణమే పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.

గత ఐదు రోజులుగా జెరూసెలెం పర్యటనలో ఉన్న సీఎం జగన్ సోమవారం మధ్యాహ్నం తిరిగి అమరావతికి చేరుకున్నారు. ముందుగా రాష్ట్రంలో గోదావరి వరద బాధితులకు అందుతున్న సహాయ చర్యలపై హోం మంత్రి సుచరిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ సుబ్రహ్మణ్యంలతో కలసి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సహాయ చర్యల్లో ఎలాంటి అలక్ష్యం తగదని అధికారులను హెచ్చరించారు. జాప్యం జరిగితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ధవళేశ్వరం వద్ద 2,3 ప్రమాద సూచికల స్థాయి దాటితేనే గతంలో దేవీపట్నం మండలం ముంపునకు గురయ్యేదని, అయితే ఇప్పుడు ఒకటో ప్రమాద స్థాయికి చేరకమునుపే ముంపునకు గురవుతోందని అధికారులు ఆందోళన వ్యక్తంచేశారు. ఇందుకు గల కారణాలను అధ్యయనంచేసి తదుపరి చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. గడచిన 5,6 రోజుల్లోనే సుమారు 500 టీఎంసీల నీరు సముద్రంలో కలసినట్లుగా అంచనాలు వేశామన్నారు. మరో రెండు రోజులపాటు మొదటి ప్రమాద సూచిక స్థాయి కొనసాగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మేడిగడ్డ వద్ద ప్రాణహిత నది నుంచి అదనంగా మరో 4 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతున్నందున ఈ పరిస్థితి నెలకొందని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రస్తుతం వర్షాలు కురవటం లేదని, వచ్చే వారం రోజుల వరకు వాతావరణశాఖ వర్ష సూచనలేవీ చేయలేదని విశదీకరించారు. మూడు రోజుల్లో సాధారణ పరిస్థితి తీసుకు రావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సంబంధిత జిల్లాల మంత్రులు పర్యటించి సహాయ చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. సకాలంలో సహాయ చర్యలు అందేలా చూడాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా తగిన వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి మందులను అందుబాటులో ఉంచుకోవాలని నిర్దేశించారు. పశు వైద్య శిబిరాలను కూడా నిర్వహించాలన్నారు. తాగునీటికి ఎలాంటి కొరత లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ పరంగా బాధితులకు అందాల్సిన తక్షణ సహాయాన్ని సత్వరమే అందించి పునరావాస కేంద్రాల్లో నిర్వాసితులను ఆదుకోవాలని పునరుద్ఘాటించారు.

## కలెక్టరేట్ ముందు యానాదుల నిరసన

నెల్లూరు,ఆగస్ట్6 (ఆర్ఎన్ఎ): ప్రజాస్పందన గ్రీవిన్స్ డే సందర్భంగా...యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. కండలేరు జలాశయ పరిధిలో ఉన్న గిరిజనులు, యానాదులను ఇబ్బందులు పెడుతున్న చేపల మాఫియాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం వినతిపత్రాన్ని సమర్పించారు. కలెక్టర్ స్పందిస్తూ.. తగు చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ జెడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెని పెంచలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కోట్లపాటి వెంకటేశ్వర్లు, కొమరిగి చెంచయ్య, మణి, మోషే, యాకనిరి బలరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు నైపుణ్యాలుపెంచుకోవాలి: ఎంపి

చీపురుపల్లి,ఆగస్ట్6 (ఆర్ ఎన్ఎ): విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను పెంచుకోవాలని కేవీబీవీ విద్యార్థినులకు విజయనగరం ఎంపీ బి.చంద్రశేఖర్ సూచించారు. చీపురుపల్లిలోని వి.అగ్రహారం నుంచి కేవీబీవీ వరకు రెండు కి.మీ. పొడవున రహదారి పక్కన మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న చీపురుపల్లి కేవీబీవీ విద్యార్థినులతో కొద్దిసేపు ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బాలికలు క్రీడా మైదానం సౌకర్యం కల్పించాలని ఎంపీని కోరారు. జూనియర్ కళాశాల భవనం, అక్కడే క్రీడా మైదానం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. అనంతరం మండల పరిషత్తులో గ్రామ వాలంటీర్ల శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు.

## కాశ్మీర్ పునర్విభజనతో రాష్ట్రాల సంఖ్య మళ్లీ 28కిచేరిక

### 9కి చేరిన కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్య
### రాష్ట్ర హోదా కోల్పోయిన కాశ్మీర్

న్యూఢిల్లీ,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): జమ్మూకాశ్మీర్ విభజనతో ఇప్పుడది రాష్ట్ర హోదా కోల్పోయింది. దీంతో దేశంలో కొత్తగా ఏర్పడ్డ తెలంగాణతో 29 రాష్ట్రాలుగా ఉన్న దేశం, ఇప్పుడుమళ్లీ 28 రాష్ట్రాలకు పడిపోయింది. జూన్ 2, 2014కి ముందు 28గా ఉన్న రాష్ట్రాల సంఖ్య తెలంగాణ ఏర్పాటుతో 29కి చేరింది. ఇప్పుడు ఆ సంఖ్య మళ్లీ 28కి చేరింది. జమ్మూకశ్మీర్‌ను విభజిస్తూ కేంద్రం తీసుకున్న తాజా నిర్ణయంతో రాష్ట్రాల సంఖ్య తగ్గి కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్య పెరిగింది. జమ్ముకశ్మీర్ రాష్ట్రాన్ని రెండు ప్రాంతాలుగా విభజిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో ప్రకటించారు. జమ్ము-కశ్మీర్ చట్టసభతో కూడిన కేంద్రపాలిత ప్రాంతంగా.. లద్దాఖ్ అసెంబ్లీ లేని కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు కానున్నాయి. రెండు ప్రాంతాలకు ప్రత్యేక లెఫ్టినెంట్ గవర్నర్లు ఉండనున్నారు. దీంతో ప్రస్తుతం రాష్ట్రాల సంఖ్య 28కి చేరగా.. కేంద్ర పాలిత ప్రాంతాల సంఖ్య తొమ్మిదికి చేరింది. ఇప్పటివరకు కశ్మీర్‌లో 22 జిల్లాలు ఉండేవి. వాటిని జమ్ము, కశ్మీర్, లద్దాఖ్ రీజియన్లుగా వ్యవహరించేవారు. కాగా, జమ్ములో 10 జిల్లాలు, కశ్మీర్‌లో 10, లద్దాఖ్‌లో రెండు జిల్లాలు ఉండేవి. తాజా కేంద్రం నిర్ణయంతో లెహ్, కార్గిల్ జిల్లాలతో కూడిన లద్దాఖ్ రీజియన్ చట్టసభలేని కేంద్రపాలిత ప్రాంతంగా మారనుంది. పది జిల్లాలతో కూడిన కశ్మీర్‌ను మరో పది జిల్లాలతో కూడిన జమ్ముతో కలిపి చట్టసభతో కూడిన కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటుచేశారు.

# 8న మార్కెట్లోకి కియా కారు



అమరావతి, ఆగస్టు 6: ప్రపంచ ప్రసిద్ధ కియామోటార్స్ ఈనెల 8న కొత్త కారు 'సెల్తోస్'ను మార్కెట్‌లోకి విడుదల చేయనుంది. ఇందులో భాగంగా సోమవారం సంస్థ ప్రతినిధులు తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో భేటీ అయ్యారు. ప్రారంభోత్సవానికి హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు. అనంతపురం జిల్లా పెనుకొండ వద్ద ఏర్పాటైన యూనిట్ ద్వారా ఏడాదికి 3 లక్షల కార్ల తయారవుతాయని వివరించారు. భవిష్యత్‌లో 7 లక్షల కార్ల ఉత్పత్తికి చేరుకోగలమనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం టర్కీ, స్లోవేకియాకు ఇంజన్లను ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు.

# వైకాపాలో చేరిన టిడిపి మాజీకార్పొరేటర్లు

### కండువా కప్పి ఆహ్వానించిన కోటంరెడ్డి

నెల్లూరు,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): నెల్లూరు రూరల్ పరిధిలోని మాజీ టిడిపి కార్పొరేటర్లు, నేతలు కలిసి సోమవారం వైసిపి కండువా కప్పుకున్నారు. సోమవారం ఉదయం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో రూరల్ కార్యాలయ ఇంఛార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అధ్యక్షతన దాసరి రాజేష్, మ్లలెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, పావల్ల ప్రసాద్, దారా వంశీ, తదితరులు వైసిపిలో చేరారు.

ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం, మంచి గౌరవం ఇస్తామని తెలిపారు. గతంలో కూడా రూరల్ నుంచి పార్టీలోకి వలసలు ఎక్కువగా వచ్చాయని, ప్రస్తుతం కూడా పార్టీలోకి వలసలు ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు. రూరల్ నియోజకవర్గంలో ప్రజల గుండె చప్పుడుకు అనుకూలంగా పని చేస్తామన్నారు. తమకు గతంలో ఓటు వేయని వారి మనసు గెలుచుకుని వచ్చే ఎన్నికల్లో తమకు ఓటు వేసే విధంగా పని చేయాలని జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగా ముందుకు వెళ్లాలని శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఆనం విజయ కుమార్ రెడ్డి, రూప్ కుమార్ యాదవ్, రంగారెడ్డి, వైవి.రామిరెడ్డి, తాటి వెంకటేశ్వర రావు, బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి, మి÷-దదె మురళీ కృష్ణా యాదవ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ సోమవారంతో శ్రీశైలంలో సందడి

### భారీగా తరలి వచ్చిన భక్తులు

శ్రీశైలం,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): శ్రీశైలం మహాక్షేత్రంలో శ్రావణ మాసం మొదటి సోమవారం కావడంతో భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. శ్రీ భ్రమరాంబిక, మల్లికార్జున స్వాములవారి దర్శనార్థం భక్తులు పోటెత్తారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండోది, అష్టాదశ శక్తి పీఠాలలో ఆరోదిగా పేరుగాంచిన శ్రీశైల మహాక్షేత్రం శివన్నామస్మరణాలతో మార్మోగుతుంది. భక్తుల రద్దీ పెరుగుతుండటంతో ఆలయ అధికారులు భక్తులకు మౌలిక సదుపాయాలతోపాటు అల్పాహారం, మంచినీరు అందిసున్నారు. ఉదయం నుంచే స్వామి, అమ్మవార్లను దర్శించుకొనేందుకు వీలు కల్పించే విధంగా ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజామున భక్తులు పాతాళగంగలో స్నానాలు ఆచరించి దర్శనానికి క్యూలైన్లలో వేచి.. అభిషేకాలం, కుంకుమార్చనలు చేసి మొక్కులు తీర్చుకుంటున్నారు. ప్రత్యేక దర్శనం కోసం రెండు గంటల సమయం పడుతుందని అధికారులు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సుప్రభాత సేవ, మహామంగళహారతి టిక్కెట్లను రద్దు చేశారు.

నాగుల పంచమి వేడుకలు

పగిడ్యాల మండల పరిధిలోని పగిడ్యాల, లక్ష్మాపురం, ప్రాతకోట, నెహ్రూనగర్, ముచ్చుమర్రి గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నాగుల కట్ట వద్ద మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేకపూజలు చేశారు. పుట్టలో పాలు పోసి నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మాయి కోసం ఇరువర్గాల ఘర్షణ

### ఒకరిపై ఒకరు కత్తులతో దాడి

కడప,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): కడప ఒకటో పట్టణ ఠాణా పరిధిలో అమ్మాయి విషయంలో ఇరువర్గాల వారు పరస్పరం కత్తులతో దాడులకు పాల్పడడంతో నలుగురికి గాయాలయ్యాయి. ఒకరు తీవ్ర కత్తిపోట్లకు గురి కావడంతో పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో కర్నూలుకు తరలించారు. దాడికి పాల్పడిన ఓ వర్గానికి సంబంధించి తొమ్మిది మందిని అరెస్టు చేసినట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు. సీఐ వివరాల మేరకు.. కడపకు చెందిన శ్రీకాంత్ వర్గంలో సాయికుమార్, గణెలిష్, రంగస్వామి, నాగేంద్రరావు, ఇమ్మానుయేలు, సురేష్, రాజు, బ్రహ్మయ్య, వీరయ్యలున్నారు. జయకృష్ణ వర్గంలో అజిత్‌కుమార్, విజయకుమార్, అసిఫ్, తులసీ, దుబ్బశీను ఉన్నారు. ఈ రెండు గ్యాంగ్‌ల మధ్య ఓ అమ్మాయి విషయమై వివాదం వచ్చింది. దీంతో నాగరాజుపేటలోని వంతెన కింద రెండు వర్గాలు ఒకరిపై ఒకరు కత్తులు, సీసాలతో దాడికి పాల్పడారు. ఈ దాడిలో శ్రీకాంత్ కత్తి పోట్లకు గురయ్యారు. మిగిలిన ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు. గాయపడిన వారందరినీ చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. వారిలో శ్రీకాంత్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో కర్నూలుకు తరలించారు. ఇరువర్గాలిచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేశారు. శ్రీకాంత్ వర్గంలో సాయికుమార్, గణెలిష్, రంగస్వామి, నాగేంద్రరావు, ఇమ్మాయేలు, సురేష్, రాజు, బ్రహ్మయ్య, వీరయ్యలను ఆదివారం అరెస్టు చేశారు. జయకృష్ణ వర్గం పోలీసుల అదుపులో ఉన్నారు.

# కాపుల సమస్య పరిష్కారం సులువే

### చిత్తశుద్ధి ప్రదర్శించాలన్న పవన్ కళ్యాణ్

భీమవరం,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): జమ్మూకశ్మీర్‌లాంటి సమస్యకు పరిష్కారాలు వెతుకుతున్నప్పుడు..

కాపుల రిజర్వేషన్ సమస్యను పరిష్కరించడం చాలా సులభమని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాపుల రిజర్వేషన్ జగన్ రాజకీయ కోణంలో చూస్తున్నారు. వ్యక్తిగత కక్షలతో పోలవరం ప్రాజెక్టును ఆపడం సరైనది కాదు. గత ప్రభుత్వ హయాం లో ఏమైనా తప్పులు, అవినీతి జరిగి ఉంటే వాటిని ఎత్తిచూపాలి, అంతేకానీ ప్రాజెక్టులు ఆలస్యం చేయటం సరికాదు.

అలాంటి చర్యలు రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తాయి. అవినీతిని వెలికితీస్తామంటున్న విషయంలో జనం నష్టపోకూడదు. అమరావతిలో పనులు ఆపడం వల్ల విదేశీ పెట్టుబడులపై విశ్వసనీయత పోతుంది. ఇది సరైన నాయకులు చేసే పని కాదు. ఏపీకి ప్రత్యేక హోదా అడిగిన వారే తిరిగి నేడు తూట్లు పొడుస్తున్నారు. నాయకుల్లో ప్రజల్లో ఆవేదన ఉంటేనే హోదా సాధ్యమవుతుంది. తెలంగాణ ప్రజల్లో ఉన్న భావోద్వేగం ఏపీ ప్రజల్లో లేదని అన్నారు.

# రోడ్లపై గుంతలను పూడ్చిన కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు



కరీంనగర్, ఆగష్టు 6(నేటినిజం ప్రతినిధి): మానవతాహృదయంతో సేవలందిస్తూ ముందుకుసాగుతున్నారు కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు. ట్రాఫిక్ క్రమబద్దీకరణ చర్యలకే తాము పరిమితం కాదు ప్రజాసేవలోనూ ముందుంటామని సేవలందిస్తున్నారు.

గతవారంరోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అపోలోరీచ్ ఆసుపత్రి ప్రాంతంలో పూర్తిగా గుంతలమయంగా మారిన రోడ్డుతో వాహనాల రాకపోకలకు అనేక ఇబ్బందులు ఏర్పడ్డాయి. వెంటనే స్పందించిన ట్రాఫిక్ పోలీసులు ఇన్స్పెక్టర్ సీతారెడ్డి, తిరుమల్‌ల అధ్వర్యంలో మట్టిని తెప్పించి, ప్రోక్లైన్, బ్లేడ్‌ట్రాక్టర్ల సహాయంతో పూడ్చారు. 15నిమిషాల వ్యవధిలో రాకపోకలు యధాతదంగా కొనసాగాయి. ట్రాఫిక్ పోలీసుల సహాయక చర్యలను అన్నివర్గాల ప్రజలతోపాటుగా పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి అభినందించారు.

**ప్రయాణీకులకు కౌన్సిలింగ్**

వివిధ ప్రైవేటు వాహనాల్లో పరిమితిమించి ప్రయాణీకులను కూర్చోబెట్టుకుని వెళుతున్న వాహదారులు, ఆ వాహనాల్లో ప్రయాణిస్తున్న ప్రయాణీకులకు నిలిపి ట్రాఫిక్ పోలీసులు మంగళవారం నాడు కరీంనగర్ లోని పలుప్రాంతాల్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. పరిమితిమించి ప్రయాణీలను తీసుకెళ్ళడం వల్ల జరిగే ప్రమాదాలను ఈ సందర్భంగా వివరించారు. ప్రతిపౌరుడు రోడ్డు నియమనిబంధనలపై అవగాహన కలిగిఉండాలని చెప్పారు. రోడ్డునియమనిబంధనలకు విస్మరించే వాహనదారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకట్రాజం, విజయ్‌కుమార్, నరేష్‌కుమార్‌లతోపాటుగా వివిధస్థాయిలకు చెందిన ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# డయల్ 100 ద్వారా 2760 ఫిర్యాదుల పరిష్కారం

## -కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్, ఆగష్టు 6(నేటినిజం ప్రతినిధి):శాంతిభద్రతలకు సంబంధించి తలెత్తే సమస్యలపై సత్వరం స్పందన, పరిష్కారం కోసం ఏర్పాటైన "డయల్ 100" సేవలకు గత జూలై నెలలో 2760 అత్యవసర ఫిర్యాదులు అందగా పరిష్కరించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

కరీంనగర్, ఆగష్టు 6:దోపిడి, దొంగతనాలు, తగాదాలు,రోడ్డు ప్రమాదాలు, హత్యలు, హత్యాయత్నాలు, ఆత్మహత్యలు, తప్పిపోవుట, కిడ్నాప్, అత్యాచారయత్నాలు, గృహహింస, అసాంఘీక కార్యకలాపాలు మొదలగు ఆపదలు సంభవించిన సందర్భంలో "డయల్ 100" సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారు. జిల్లాలో గడిచిన జూలై నెలలో 2760 ఫిర్యాధులను స్వీకరించి పరిష్కరించడం జరిగింది.ఇందులో 37 ఫిర్యాధులపై కేసులు నమోదు చేయడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.

<u>కమీషనరేట్ కేంద్రంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు</u>

ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు మంగళవారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో జరిగాయి. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి(పరిపాలన) పి రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్దాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషిచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి యేసురత్నం, ఇన్స్పెక్టర్లు విద్యాసాగర్, రమేష్, ఆర్ఐలు మల్లేశం,జానీమియా, ఐటికోంటీం, సిఎఫ్ఎల్ ఇంచార్జి మురళీ వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయం నెరవేరింది:రాంమాధవ్

న్యూఢిల్లీ,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): కశ్మీర్‌పై కీలక ప్రకటనలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల పట్ల భాజపా ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది అద్భుతమైన రోజు. ఎట్టకేలకు జమ్ముకశ్మీర్‌ను భారత్‌లో పూర్తిగా విలీనం చేయాలన్న శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మొదలుకొని ఎంతో మంది అమరుల త్యాగాలు ఫలించాయి. సమగ్ర భారతదేశం కోసం ఏడు దశాబ్దాలుగా సాగుతున్న పోరాటానికి ఇక తెరపడింది. జీవితంతో అసలు ఇలాంటి పరిణామం వస్తుందని ఊహించామా? అని రామ్ మాధవ్ ట్వీట్ చేశారు. అధికరణ 370 రద్దుతో పాటు, 35ఏ రద్దు, జమ్ముకశ్మీర్‌ను రెండు ప్రాంతాలుగా విభజిస్తూ అమిత్ షా రాజ్యసభలో ప్రకటించిన విషయం తెలిసిందే. జమ్ము కశ్మీర్‌ను చట్టసభతో కూడిన కేంద్ర పాలిత ప్రాంతంగా, లద్దాఖ్‌ను చట్టసభలేని కేంద్రపాలిత ప్రాతంగా ప్రకటించారు. అలాగే ప్రధాని మోడీ గతంలో కాశ్మీర్‌పై పాల్గొన్న సమావేశపుఫోటోనే ట్వీట్ చేశారు.

# స్కూల్ బస్సు ఢీకొని బాలుడితో సహా ఇద్దరుమృతి

హైదరాబాద్,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): స్కూల్ బస్సు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతిచెందిన సంఘటన సోమవారం ఉదయం మీర్ పేట్ లో జరిగింది. బాలకృష్ణ(25) అనే వ్యక్తి ఇద్దరు పిల్లలు శ్రేయాస్(10), లోక్చిత(13)ను బైక్ పై ఎక్కించుకుని వెళ్తుండగా..సడెన్ గా ఎదురుగా వస్తున్న బస్సు ఢీకొట్టింది.

దీంతో బైకుపై ఉన్న బాలకృష్ణ, శ్రేయాస్ అక్కడికక్కడే చనిపోగా..పాప లోక్చితకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు డెడ్ బాడీలను పోస్ట్ మార్టమ్ కోసం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. గాయపడ్డ పాపను హాస్పిటల్ లో చేర్చి ట్రీట్ మెంట్ అందిస్తున్నట్లు తెలిపారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాల్సిందే

విజయవాడ,ఆగస్ట్ 6 (ఆర్ఎన్ఎ): సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ నిర్ణయం ప్రకటించాలని ఉపాధ్యాయ సంఘాలు పేర్కొన్నారు. ఈ పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఏడు రోజులు సిపిఎస్‌పై పిడిఎఫ్ ఎమ్మెల్సీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారన్నారు. ఈ సందర్భంగా పిఎఫ్ సౌకర్యం కల్పనకు ప్రభుత్వం ఆలోచన చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కొత్త ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేసి డిఎస్‌సి ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 30 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలకు యుపి స్కూళ్లకు ప్రధానోపాధ్యాయ పోస్టుల మంజూరుతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు.

# ప్రతి ఒక్కరికీ గృహవసతి

విజయనగరం,ఆగస్ట్6 (ఆర్ఎన్ఎ): బలిజిపేట తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఇళ్లపట్టాలు అందజేసి, పక్కా గృహాల మంజూరుకు ప్రతిపాదన చేస్తామని తహసీల్దార్ లక్ష్మిప్రసాద్ అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన లబ్దిదారుల నుంచి స్పందన కార్యక్రమంలో వినతులు స్వీకరించారు. మండలంలో 1958 మంది ఇళ్ల స్థలాల కోసం 1366 మంది పక్కాగృహాల కోసం దరఖాస్తులు అందజేశారని తెలిపారు. అర్హులైనవారిని గుర్తించి ఇళ్లస్థలాలను ఇస్తామని పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల కోసం మండలంలో 10.31 ఎకరాల స్థలాన్ని గుర్తించినట్లు తహసీల్దార్ అన్నారు. ఒక్కొక్కరికి 1.5 సెంట్ల ఇంటిస్థలాన్ని పట్టాకు కేటాయిస్తామని ఆయన తెలిపారు. ఇదిలావుంటే బలిజిపేట మండలంలో గ్రామవాలంటీర్లుగా ఎంపికైన అభ్యర్థులకు విధులు, బాధ్యతలపై శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. స్థానిక మండల పరిషత్తు, వెలుగు కార్యాలయాల్లో ఎంపీడీవో దేవకుమార్, ఏవో సూర్యప్రకాశ్, ఏపీవో సత్యవతి, మండల పరిషత్తు కార్యాలయ ఏవో పార్వతి వేర్వేరుగా శిక్షణనిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాలలో జాతి, కుల,మత, వర్గ, వర్ణ విచక్షణ లేకుండా నిజాయతీగా అందజేయాలని వారు కోరారు. గ్రామ సచివాలయానికి అందు బాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయాలని వారు కోరారు. కార్యక్ర మంలో 12 గ్రామపంచాయతీల వాలంటీర్లు పాల్గొన్నారు.

# శ్రమదానంతో కాలువ పునర్నిర్మాణం

విజయనగరం,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): బలిజిపేట మండల రైతాంగానికి ప్రధాన సాగునీటి వనరుగా కొనసాగుతున్న పెదంకలాం కాల్వలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు శ్రమదానం నిర్వహించారు. 25 కి.మీ. పరిధిలో ఉన్న ఈ కాల్వ నీటిని అధికారులు కొన్ని రోజుల కింద విడుదల చేసినప్పటికీ కాల్వ నీటి ప్రవాహానికి అడ్డంకి ఏర్పడింది. దీంతో గుర్తించిన రైతులు కాల్వలో పేరుకుపోయిన చెత్త, పిచ్చిమొక్కలను, మురుగును తొలగించారు. ఆనకట్టవద్ద చిలకలపల్లి రైతులు 30 మంది, అరసాడ పదో కిలోమీటర్ వద్ద పలగర గ్రామ రైతులు 40 మంది శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ పనులను నీటి పారుదల శాఖ ఏఈ వేణుగోపాల్ పరిశీలించారు.

# పంచాయితీ భవనాల పరిశీలన

విజయనగరం,ఆగస్ట్6 (ఆర్ఎన్ఎ): ప్రభుత్వ నిధులతో నిర్మించిన పంచాయతీ భవనాలను పంచాయతీ రాజ్‌శాఖ డీఈ ఎమ్.రత్నకు మార్ సోమవారం పరిశీలించారు. రూ.13లక్షలతో బలిజపేట మండలంలోని గంగాడ, అంపావల్లి, సుభద్ర, శివరామపురం, పణుకువలస, చాకరాపల్లి, నారంనాయుడువలస, వంతరాం, నూకలవాడ, పెద్దింపేట, అరసాడ గ్రామాలలో వీటి నిర్మాణాలను గుత్తేదారులు పూర్తిచేశారు. వీటి నాణ్యతను డీఈ సోమవారం పరిశీలించి ప్రారంభానికి అనుమతిచ్చారు. వెంగాపురం గ్రామంలో మినహా మిగతా 12 భవనాలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయని ఆయన విలేకర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈ మహమ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా ఇక ఎండమావే

## హోదా ఉంటే లక్షల ఉద్యోగాలు వచ్చేవి
## కడప ఉక్కుపై స్పష్టత ఇవ్వని కేంద్రం

కడప,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): పార్లమెంట్ సాక్షిగా హామీ యిచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చి ఉంటే.. ఈ పాటికే చాలా మార్పులను చూసి ఉండేవాళ్లం. లక్షల ఉద్యోగాలు వచ్చి ఉండేవి. ఈ ఐదున్నరేళ్లలో ఎన్నో పరిశ్రమలు, హోటళ్లు, ఆస్పత్రులు కట్టేవాళ్లు, చదువుకునే యువతకు భరోసా వచ్చేది... కానీ అధికారంలో ఉన్నవారు మోసం చేయడంతో ఆ పరిస్థితిని మనం చూడలేక పోతున్నామని అఖిల పక్షనేతలు అభిప్రాయపడ్డారు. కడప ఉక్కు కోసంఎంతగానో పోరాడినా దానిని సాధించకుండానే పోయామని అన్నారు. గతంలో ఎన్నో పోరాటాలు చేసినా కలసి రాకపోవడం, అధికార పార్టీ కలవక పోవడం వల్ల కేంద్రం అలుసుగా తీసుకుందన్నారు. విభజనతో జరిగిన నష్టాన్ని ప్రత్యేక హోదాతో మాత్రమే పూడ్చగలమని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్ని అన్నారు. ఇకపోతే ప్రత్యేక హోదాకోసం యువత కలిసిరావాలని, నిరంతరాయంగా ప్రత్యేక హోదా వచ్చేవరకు పోరాటాలు కొనసాగించాలన్నారు. విభజనతో జరిగిన నష్టాన్ని ప్రత్యేక హోదా మాత్రమే పూడ్చగలదు. అందుకే మన హక్కును సాధించుకోవడానికి నిరంతరాయంగా, ఐక్యంగా పోరాడుదామని అన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా అందరం కలిసికట్టుగా పోరాడం. ప్రత్యేక హోదా కోసం ఇక్కడికొస్తే కేసులు పెడతామని విద్యార్థులను బెదిరించారు. చట్టసభలైన పార్లమెంట్, అసెంబ్లీల్లోనూ ప్రత్యేక హోదా అంశంపై ఎంపీలు, ఎమ్మెల్యేలు గట్టిగా పోరాటం చేశారు. ఇవన్నీ చేసినా పాలకులు హోదా ఇచ్చారా?..అంటే లేదని అంటున్నారు. వైకాపా ఎలాంటి విధానం అనుసరిస్తోందో అని ఎదురు చూస్తున్నారు. ఇకపోతే కడప స్టీల్ ప్లాంట్ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాగుడు మూతలు ఆడుతున్నాయి. దీరినూ నాలుగేళ్లయినా నిర్ణయం తీసుకుండా నాన్చివేత ధోరణినే మరోమారు అవలంబించారు. అందుబాటులో ఉన్న ఇనుప ఖనిజం, మైనింగ్ లీజు వివరాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదంటూ కేంద్ర ఉక్కు శాఖ మళ్లీ పాత పాటే పాడింది. కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై సమీక్ష నిర్వహించిన కేంద్ర ఉక్కుశాఖ సాంకేతిక నివేదిక ఇవ్వాలని మెకాన్ సంస్థను ఆదేశించింది. ఇప్పటికే మెకాన్ సంస్థ ముసాయిదా నివేదిక ఉక్కు శాఖకు అందేజేసింది. సాంకేతిక నివేదికపై వివిధ సంస్థలు కసరత్తు చేస్తున్నాయి. ఇనుప ఖనిజం నిల్వలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదిక కోసం ఎదురుచూస్తున్నామని కేంద్ర ఉక్కు శాఖ పేర్కొంది. మైనింగ్ లీజు, అందుబాటులో ఉన్న ఇనుప ఖనిజం వివరాలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకోవాలని మెకాన్ సంస్థను ఆదేశించింది. ఆ వివరాల ఆధారంగానే సాధ్యాసాధ్యాల నివేదిక రిపోర్టు తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొంది. అయినా త్వరగా నిర్ణయం తీసుకోకపోవడం కూడా యువతలో నిరాశ ఎదురవుతోంది.

# ఏకపక్ష నిర్ణయాలతో నిలిచిన పోలవరం పనులు



గుంటూరు, ఆగస్టు 6: ఒక మనిషి మీద కోపంతోనో, ఒక పార్టీపై బురదజల్లాలనే అక్కసుతోనో రాష్ట్ర ప్రయోజనాలను కాలరాయడం భావ్యం కాదని, వైసీపీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు భావితరాల భవిష్యత్తును దెబ్బ తీసేవిగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. సోమవారం గుంటూరులోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ ముఖ్యనేతలతో చంద్రబాబు సమావేశమై రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ పోలవరంలో అవినీతి అని చెప్పి కాంట్రాక్ట్ సంస్థలకు మ్యూచువల్ కన్సెంట్ కింద నోటీసులు ఇవ్వడం సహేతుకం కాదన్నారు. పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన నేపథ్యంలో ప్రాజెక్టువరంగా తీసుకునే నిర్ణయాలు కేంద్రాన్ని ఒప్పించి చేయాలే తప్ప ఏకపక్షంగా ఉండకూడదని తెలిపారు. కేంద్ర మంత్రి సూచనల మేరకే పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పిపిఎ)కు చెప్పి చేశామని, గత ప్రభుత్వాల హయాంలో 7 శాతం మాత్రమే పనులు జరగ్గా టీడీపీ ప్రభుత్వ హయాంలో 70 శాతం వరకు పూర్తిచేశామంటే అందరి సహకారంతోనే సాధ్యమైందని గుర్తుంచుకోవాలన్నారు. అలాంటిది ఇప్పుడు ఏకపక్షంగా నవయుగ, బెకం కంపెనీలను పనుల నుండి తొలగిపోవాలంటూ నోటీసులు ఇవ్వడాన్ని ఆయన ఆక్షేపించారు. ఇదంతా కేవలం నచ్చిన వారికి పనులు కట్టబెట్టేందుకేనా అంటూ ప్రశ్నించారు. నేను సీఎం, సుప్రీం అనే అహంభావం అసెంబ్లీలో, పాలనలో అడుగడుగునా కన్పిస్తుందని, ఆధిక్య ధోరణితో ముఖ్యమంత్రి వ్యవహరిస్తే నష్టపోయేది రాష్ట్రమేనన్న అంశాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.

**కార్మిక కుటుంబాలకు టీడీపీ నేతలు అండగా నిలవాలి**

రాష్ట్రంలో ఇసుక కొరత కారణంగా 32 వృత్తులకు చెందిన 20 లక్షల కార్మికుల కుటుంబాలు పూట గడవక అల్లాడుతున్నాయని, ధర్నాలు, దీక్షలకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. వారందరికీ తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘీభావంగా నిలవాలని సూచించారు. కష్టాల్లో ఉన్న భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేట నిషేద సమయంలో మత్స్యకార కుటుంబాలను ఆదుకున్నట్లే ప్రస్తుతం ఉపాధి కోల్పోయిన కుటుంబాలకు పరిహారం అందించాలని రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇసుక పాలసీపై కావాలని కాలయాపన చేయడం వెనుక అంతర్యమేంటో చెప్పాలని నిలదీశారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో ఇసుక ధరలు పెరిగిపోవడం వెనుక వైసీపీ నేతల హస్తం ఉందన్న అనుమానం కలుగుతుందన్నారు. కొత్త పాలసీ వచ్చే వరకు గత ప్రభుత్వ ఉచిత ఇసుక విధానానే?న కొనసాగిస్తే ధరలు ఐదారు రెట్లు పెరిగేవి కాదని, కార్మికులు రోడ్డున పడాల్సిన పరిస్థితి ఉండేది కాదని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు, ఎమ్మెల్సీలు డొక్కా మాణిక్య వరప్రసాద్, రాజేంద్రప్రసాద్, అశోక్‌బాబు, టిడి జనార్ధన్, వివివి చౌదరి, నారా లోకేష్, మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, జవహర్, దేవినేని ఉమామహేశ్వరరావు, అధికార ప్రతినిధులు పంచుమర్తి అనూరాధ, నాగుల్‌మీరా, గురజాల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# చింతమడకలో ప్రజలకు ఆరోగ్య పరీక్షలు

## -ప్రారంభించిన ఎమ్మెల్యే హరీష్ రావు




సంగారెడ్డి, ఆగస్ట్5(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమాన్ని చింతమడక నుంచి ప్రారంభించడం గర్వంగా ఉందని మాజీ మంత్రి, ఎంఎల్ఎ హరీశ్‌రావు అన్నారు. సిఎం కెసిఆర్ స్వగ్రామం చింతమడకలో యశోద హాస్పిటల్స్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ హరీశ్ రావు మాట్లాడుతూ.. సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య రాష్ట్రంగా చేసేందుకు ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. చింతమడకలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికి యశోద ఆస్పత్రి వైద్యులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో ద్వారా ప్రజలు గుండె నొప్పి, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు తదితర అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు కూడా చేస్తారన్నారు. ప్రతి వ్యక్తి పూర్తి ఆరోగ్య ప్రొఫైల్ ను అధికారులు సిద్ధం చేస్తారని హరీశ్ రావు వెల్లడించారు. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన మహిళల్లో బ్రెస్టు క్యాన్సర్ సమస్య ఎక్కువవుతుందని, అందుకు సంబంధించిన మందులను ఈ శిబిరం ద్వారా అందజేస్తారని వాటిని శ్రద్ధగా వాడుకోవాలని హరీశ్‌రావు సూచించారు. మరోవైపు చింతమడకలో మినీ అర్బన్ పార్కు రూపుదిద్దుకోనుంది. ఇటీవల చింతమడక గ్రామాన్ని సందర్శించిన కేసీఆర్... గ్రామ సమీపంలో ఉన్న 98 ఎకరాల విస్తీర్ణంలో అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ క్రమంలో... మాజీ మంత్రి హరీష్‌రావు ఉన్నతాధికారులతో కలిసి సోమవారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ ప్రాంతంలో ఒక మినీ అర్బన్ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ఇదే ప్రాంతంలో చిన్నారుల కోసం అడ్వెంచరస్ స్పోర్ట్స్ కూడా అందుబాటులోకి తేనున్నట్లు హరీష్‌రావు చెప్పారు. దీనిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

# పంట పెట్టుబడి నిరంతరం కొనసాగే పథకం

## రైతులు అందరికీ సాయం అందుతుంది

### మంత్రిఎర్రబెల్లి దయాకర్రావు

వరంగల్,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): భూమి ఉన్న ప్రతి ఒక్క రైతుకు రైతుబంధు పథకం కింద పంట పెట్టుబడి అందుతుంది. భూములకు సంబంధించి ఏవైనా ఇబ్బందులుండి ఇప్పుడు పంట పెట్టుబడి రాని రైతుల

సమస్యలను పరిష్కరించి, వారికి కూడా పంట పెట్టుబడి అందిస్తామనిమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రైతులకు పంట పెట్టుబడి ఇచ్చే ఈ రైతు బంధు పథకం ఇక నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. నాలుగేళ్ల కింద వ్యవసాయం అంటే గిట్టుబాటుకానిదిగా, దండగగా ఉండేనని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయాన్ని పండగగా మార్చేందుకు సిఎం కేసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు రైతు పంట పెట్టుబడి కోసం ఎవరివైపు చూడకుండా ఉండేందుకు ఎకరానికి ఏటా 10000 రూపాయల ఆర్థిక సాయం చేస్తున్నారని చెప్పారు. దేశంలో ఇంత వరకు రైతుకు పంట పెట్టుబడి ఇచ్చిన ప్రభుత్వంగానీ, నాయకులుగానీ లేరన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన ఈ పంట పెట్టుబడి పథకంవైపు దేశం మొత్తం చూస్తోందన్నారు. వ్యవసాయానికి కనీసం రెండు గంటలు కూడా కరెంటు రాని పరిస్థితిని మార్చి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నారని, ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నారని, కోటి ఎకరాలను మాగాణాగా మార్చేందుకు సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నారని అన్నారు. రైతులకే కాకుండా పేదింట్లో ఆడపిల్ల పెళ్లి తల్లిదండ్రులకు భారం కావద్దని మొదట్లో 51వేల రూపాయలు ఇచ్చారని, అది సరిపోదని దానిని 75వేల రూపాయలకు పెంచారని, అదీ చాలడం లేదని ఇప్పుడు లక్షా 116 రూపాయలను ఇస్తున్నారన్నారు. పేదింట్లో ఆడపిల్ల గర్భం దాల్చితే ప్రసవం అయ్యే వరకు పని చేయాల్సి వస్తుందని గుర్తించిన సిఎం కేసిఆర్ ఇక అలాంటి పరిస్థితి ఉండొద్దని ప్రసవానికి మూడు నెలల ముందు, ప్రసవం తర్వాత మూడు నెలల వరకు నెలకు 2000 రూపాయల చొప్పున ఆరు నెలల పాటు 12వేల రూపాయలు, ఆడపిల్ల పుడితే అదనంగా 1000 రూపాయలు కలిపి 13వేల రూపాయలు అందిస్తున్నారని చెప్పారు. అంతే కాకుండా తల్లిబిడ్డలను అమ్మఒడి వాహనంలో ఇంటి దగ్గర దించుతున్న ప్రభుత్వం దేశంలో తెలంగాణ ప్రభుత్వం ఒక్కటేనని అన్నారు. ఇంతటి మంచి పథకాలు అమలు చేస్తున్న సిఎం కేసిఆర్ ను నిండు మనసుతో దీవించాలని కోరారు.

## రాజగోపాల్రెడ్డి త్వరలో..

# బీజేపీలో చేరడం ఖాయం

**- చాలామంది నేతలు చేరేందుకు సిద్ధంగా ఉన్నారు**

**- కశ్మీర్ నిర్ణయంపై ప్రజలు హర్షిస్తున్నారు**

**- ఆగస్టు 5 చరిత్ర తిరగరాసిన రోజు**

**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్**

నల్లగొండ, ఆగస్టు6(ఆర్ఎన్ఎ) : రానున్న కాలంలో బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రావటం ఖాయమని, ప్రజలంతా బీజేపీని గెలిపించేందుకు సిద్ధమవుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. మంగళవారం నల్గొండలో బీజేపీ సభ్యత్వ స్వీకరణ కార్యక్రమానికి హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడారు.. రాజగోపాల్ రెడ్డి త్వరలో బీజేపీలో చేరడం ఖాయమని, పలు పార్టీల నుంచి ముఖ్యనేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని లక్ష్మణ్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపరిచేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని అన్నారు. సభ్యత్వ స్వీకరణకు ప్రజల నుంచి భారీ ఆదరణ వస్తోందన్నారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు సిద్ధమన్నారు. కుటుంబ రహిత, అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమని లక్ష్మణ్ పేర్కొన్నారు. కశ్మీర్ అంశంలో 370 ఆర్టికల్ రద్దు చేస్తూ... బీజేపీ తీసుకున్న సాహసోపేత నిర్ణయంపై ప్రజలు హర్షిస్తున్నారని, ఆగస్టు 5వ తేదీ చరిత్ర తిరగరాసిన రోజని లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం కాశ్మీర్ సమగ్రాభివృద్ధికి కేంద్రం తీసుకున్న చర్యలు దోహదపడతాయన్నారు. విపక్షాల వ్యాఖ్యలను దేశ ప్రజలు క్షమించబోరని, ప్రాంతీయ పార్టీలు కులం, మతం, ప్రాంతాల పేరుతో కుళ్లు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. అందుకే తెలంగాణలో బీజేపీకి రానున్న కాలంలో పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి త్వరలో బీజేపీలో చేరడం ఖాయమని, ఇంకా చాలా మంది బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. బంగారు తెలంగాణగా రాష్ట్రాన్ని మారుస్తానని చెప్పిన కేసీఆర్.. కుటుంబ పాలన రాష్ట్రంగా మార్చుకున్నారని లక్ష్మణ్ విమర్శించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంలో కేసీఆర్ పూరిగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే, పేదరిక నిర్మూలన, అవినీతి రహిత పాలన సాగాలంటే బీజేపీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోనేతలు పాల్గొన్నారు.

# యురేనియం తవ్వకాలపై పోరాటం సాగిస్తాం

**- నల్లమల లూటీని అడ్డుకుంటాం**

**- ఏఐసీసీ కార్యదర్శి వంశీచందర్ రెడ్డి**

హైదరాబాద్, ఆగస్టు6(ఆర్ఎన్ఎ) : ప్రకృతి అందాలకు నెలవైన, దట్టమైన అటవీ సంపద కలిగిన నల్లమలను లూటీ చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ఈ కుట్రలను అడ్డుకొని తీరుతామని, అందుకోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఏఐసీసీ కార్యదర్శి వంశీచందర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం గాంధీ భవన్లో నాగర్కర్నూల్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. నల్లమల అడవిలో యురేనియం తవ్వకాలను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. తెలంగాణకు ఊటీ లాంటి నల్లమల ప్రాంతాన్ని పాలకులు లూటీ చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. గతంలో తామంతా ఉద్యమిస్తే తవ్వకాల ని?ర్ణయంపై వెనక్కు తగ్గారని, కానీ కేంద్రం నుంచి అన్ని అనుమతులు వచ్చాయని మళ్లీ తవ్వకాలు మొదలు పెట్టాలని చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 'నల్లమల టైగర్ రిజర్వు ఫారెస్టు. చెంచులు, ఆదివాసీలు బతుకుతున్న ప్రాంతం. ఇక్కడ తవ్వకాలను మేం ఖచ్చితంగా వ్యతిరేకిస్తున్నామని, బహుళజాతి కంపెనీలకు కోట్ల రూపాయలు కట్టబెట్టడానికి ఇక్కడి ప్రజలను, అటవీ సంపదను బలి చేస్తారా అంటూ ప్రశ్నించారు. విదేశాల్లో, కడపలో కూడా యురేనియం తవ్వకాలను ఆపేశారని, యురేనియం తవ్వకాల వల్ల పుట్టబోయే బిడ్డలకు కూడా అంగవైకల్యం ఏర్పడుతుందని, ప్రకృతి పూర్తిగా నాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైలం నదీ జలాలు కలుషితం అవుతాయని, నాగార్జునసాగర్ నీరు తాగే హైదరాబాద్ ప్రజలపై కూడా ఈ ప్రభావం పడనుందన్నారు. గతంలో కేసీఆర్ కూతురు, మాజీ ఎంపీ కవిత యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. మాతో కలిసి వచ్చే అందరితో కలిసి పోరాటాలు చేస్తామని, ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని, తవ్వకాల నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు మా ఉద్యమం ఆగదని హెచ్చరించారు.

# ఢిల్లీ తెలంగాణ భవన్లో జయశంకర్సార్ జయంతి వేడుకలు



ఢిల్లీ, ఆగస్ట్6: తెలంగాణ భవన్లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ లోక్సభ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు, లోక్సభ, రాజ్యసభ ఎంపీలు పాల్గొన్నారు. జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసిన పార్లమెంట్ సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నామానాగేశ్వరరావు మాట్లాడుతూ... జయశంకర్ సార్ గురించి ఎంత చెప్పుకున్నా, ఆయనది తరగని చరిత్ర. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని, తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. ఆయన ఆలోచన మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ గారు, ప్రొపెసర్ జయశంకర్ సార్ ఆలోచన విధానాలతో చక్కగా నడిపిస్తున్నారు. జయశంకర్ సార్ ఆలోచనలు, ఆశయాలను ప్రజాప్రతినిధులుగా ముందుకు కొనసాగిస్తామని తెలిపారు.

## కెసిఆర్ నమ్మకాన్ని నిలబెట్టండి: గొంగిడి సునీత

యాదాద్రి భువనగిరి,మే16 (ఆర్ఎన్ఎ): ప్రభుత్వం అందిస్తోన్న ఉచిత విద్యుత్, ఉచిత పెట్టుబడి ఆర్థికసహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. ఎరువులు, విత్తనాలకు, ఇతర వ్యవసాయ పనులకు మాత్రమే సాగు పెట్టుబడిని వినియోగించుకోవాలన్నారు. రైతుబంధు పథకంతో వ్యవసాయ రంగంలో సరికొత్త వెలుగులు రానున్నాయని, సాగు కోసం దళారుల వద్దకు, వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లి అప్పులు చేసే సమస్యల నుంచి సీఎం కేసీఆర్ గట్టెక్కించారని అన్నారు. రైతులకు ఉచితంగా పెట్టుబడిని అందిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. దేశంలోనే రైతులను ఆదుకొని, వారికి ప్రయోజనం కలిగించే విధంగా సీఎం కేసీఆర్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఎకరాకు రూ.5 వేల చొప్పున రెండు పంటలకు రూ.8 వేలు ఇవ్వడం ద్వారా రైతులకు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడిని ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వడం ద్వారా వారి కష్టాలనుంచి గట్టెక్కించిందన్నారు. ఇంటికే పాస్పుస్తకాలు పంపే సౌకర్యం టీఆర్ఎస్ ప్రభుత్వం లోనే సీఎం కేసీఆర్ ఆలోచనతో జరుగుతోందన్నారు.

## ఆమె త్వరగా కోలుకోవాలి

### కోర్టులపై తనకు నమ్మకం ఉందన్న ఎమ్మెల్యే సెంగార్

లక్నో,ఆగస్ట్6 (ఆర్ఎన్ఎ): ఉన్నావ్ అత్యాచార బాధితురాలు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఈ కేసులో ప్రధాన నిందితుడు, భాజపా బహిష్కృత ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగార్ వ్యాఖ్యానించారు. సెంగార్తో పాటు మరో నిందితుడు శశి సింగ్ను ఈరోజు దిల్లీలోని తీస్ హజారీ కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా సెంగార్ మీడియాతో మాట్లాడుతూ తనపై రాజకీయంగా కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తనకు న్యాయస్థానాలపై నమ్మకం ఉందని..తాను ఎప్పటికీ భాజపా కార్యకర్తనేనన్నారు. పార్టీకి ఎప్పుడూ విధేయుడినై పనిచేస్తానని పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు సెంగార్ సహా ఇతర నిందితులను తమ ముందు ప్రవేశపెట్టాలని దిల్లీ కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. గతేడాది బాధితురాలి తండ్రి పోలీస్ కస్టడీలో చనిపోవడం, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో బాధితురాలి సమీప బంధువులు మరణించడం లాంటి ఘటనలు తీవ్ర సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అదే ప్రమాదంలో బాధితురాలు, ఆమె లాయర్ తీవ్రంగా గాయపడి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అనేక ఆరోపణల నేపథ్యంలో గురువారం సెంగార్ను భాజపా పార్టీ నుంచి బహిష్కరించింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు కుటుంబ సభ్యుల కోరిక మేరకు ఘటనకు సంబంధించిన అన్ని కేసులను దిల్లీకి బదిలీ చేయాలని ఆదేశించింది. బాధితురాలి హత్యకు సెంగార్ కుట్రపన్నారన్న ఆరోపణలపై ప్రస్తుతం సీబీఐ ముమ్మంగా దర్యాప్తు జరుపుతోంది.

### 370 రద్దు సాహసోపేత నిర్ణయం: దత్తాత్రేయ

హైదరాబాద్,ఆగస్ట్6 (ఆంఎన్ఎ): జమ్మూకశ్మీర్కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే అధికరణ 370ని కేంద్రం రద్దుచేయడంపై భాజపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి దత్తాత్రేయ స్పందించారు. కేంద్రం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందన్నారు. దేశ సమైక్యతకు, సమగ్రతకు కట్టుబడే భాజపా నిర్ణయాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఒకే దేశం - ఒకే రాజ్యాంగం అనే నినాదాన్ని భాజపా అమలు చేస్తోందన్నారు. ఎన్నోఏళ్లుగా భారత్నుంచి కాశ్మీర్ను దూరంగా ఉంచిన 370 రద్దుతో ఇప్పుడ సమైక్య భారతం ఏర్పడిందన్నారు

## ములుగు

# సానుకూల దృక్పథంతో సమస్యలు పరిష్కరించాలి

**–కలెక్టర్ సి. నారాయణరెడ్డి**



ములుగు, ఆగష్టు 6 (నేటినిజం ప్రతినిధి):సానుకూల దృక్పథంతో ఉండి ప్రజలు మన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ఫిర్యాదులు స్వీకరించిన సందర్భంగా అధికారులనుద్దేశించి మాట్లాడారు. ప్రజల సమస్యలు దృష్టిలో ఉంచుకొని ఎలాంటి జాప్యం చేయకుండా సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 59 దరఖాస్తులు వచ్చాయి. ములుగు మండలం కాసిందేవిపేట గ్రామ శివారు రామయ్యపల్లిలో నివసిస్తున్న 35 నిరుపేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరారు. కొత్తగూడ మండలం పునుగొండ్ల గ్రామంలో మేడారం జాతర తిరుగువారం రోజు అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని గ్రామస్థులు అర్జీ పెట్టుకున్నారు. ములుగు మండలం ఇంచెర్ల సమీపంలో అడవిలో వాచర్గా పని చేస్తున్న తనకు అధికారులు వేతనాలు చెల్లించడం లేదని కట్టయ్య ఫిర్యాదు చేశారు. మంగపేట మండలం పాలాంపుగూడెం గ్రామానికి చెందిన వాసం చిన్నక్క తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రమాదేవి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హరితహారం కార్యక్రమం అమల్లో భాగంగా జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలకు ఇచ్చిన లక్ష్యాలను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ములుగు కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. సోమవారం ఆయన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో నిర్వహించిన సెల్ కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడారు. వారం రోజుల్లో పూర్తి చేయకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం చేస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అటవీశాఖకు కేటాయించిన లక్ష్యంలో ఇప్పటికే 90 శాతం పూర్తి చేసిన వారిని ఆయన అభినందించారు. ఇతర ప్రభుత్వ శాఖలు కూడా అదే స్ఫూర్తితో వెళ్లాలని ఆదేశించారు. వ్యవసాయశాఖ ద్వారా నాటిన మొక్కల శాతం తక్కువగా ఉన్నందున కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ వారం రోజుల్లోగా లక్ష్యాన్ని పూర్తి చేసి జియో ట్యాగింగ్ చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అదికారి గౌస్ హైదర్ను ఆదేశించారు. ఈనెల 6న నిర్వహించనున్న ఉద్యోగుల హరితహారాన్ని అన్ని కార్యాలయాలలో పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు. అన్ని గ్రామాల్లో శ్మశానవాటిక, డంపింగ్యార్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, స్థలాలు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై అధికారులు శ్రద్ధ చూపించాలన్నారు.

# ములుగు జిల్లాకు 8 మంది రెవెన్యూ అధికారుల కేటాయింపు

ములుగు, ఆగష్టు 6 (నేటినిజం ప్రతినిధి):కొత్తగా ఏర్పాటైన ములుగు జిల్లాకు ఉమ్మడి జిల్లాల పరిధిలోని పలు జిల్లాల నుంచి వివిధ స్థాయిలో ఉన్న 8 మంది రెవెన్యూ అధికారులను కేటాయిస్తూ సోమవారం సీసీఎల్ఏ నుంచి ఉత్తర్వులు అందాయి. వరంగల్ అర్బన్ జిల్లా నుంచి కలెక్టరేట్లోని తహసీల్దార్ సీహెచ్.రాజు, నయాబ్ తహసీల్దార్ జి.లక్ష్మణ్, గ్రామీణ జిల్లా నుంచి సీనియర్ అసిస్టెంట్ నూతన్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ మేరుగు రమేష్, మహబూబాబాద్ నుంచి తహసీల్దార్ ఎం.ఏ రాజు, జయశంకర్ భూపాలపల్లి నుంచి మొగుళ్లపల్లి తహసీల్దార్ ఎం.రాజ్ప్రకాశ్, సీనియర్ అసిస్టెంట్ సీహెచ్.జగన్, అటెండర్ భాస్కర్ ములుగు జిల్లాకు వెళ్లనున్నారు. వీరిని వెంటనే రిలీవ్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# కాశ్మీర్పై నిర్ణయం చారిత్రాత్మకం

## కేంద్ర నిర్ణయాన్ని స్వాగతించిన ఎబివిపి

## కాశ్మీర్లో విద్యారంగం పురోగమిస్తుందని వ్యాఖ్య

హైదరాబాద్,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం.. ఆ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖ స్వాగతించింది. చారిత్రాకమైన కాశ్మీర్ బిల్లు ఆమోదంపొందడం పట్ల హర్షం వ్యక్తంచేసింది. ఒకే దేశము . ఒకే ప్రధాని. ఒకే రాజ్యాంగం.. కోరుకున్న శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కల నెరవేరడం సంతోషమని పేర్కొంది. కశ్మీర్ విద్యార్థులు గన్నులతో కాదు ఇక నుండి పెన్నులతో ఉండాలని కోరింది. రాబోయే రోజుల్లో కాశ్మీర్ గొప్ప సంపన్న రాష్ట్రం కాబోతుందన్నారు. కాశ్మీర్ విద్యార్థుల్లో అమోఘమైన ప్రతిభ ఉందన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాలు చేసే ప్రతిపక్ష పార్టీల నేతలు బుద్ధి మార్చుకొని కశ్మీర్ యువత ఎదుగడలకు, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా జమ్మూ కాశ్మీర్ లడక్ కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ దేశంలో రాజ్యాంగం ఏ నిర్ణయం తీసుకున్నా ఇప్పుడు నిర్ణయాలన్నీ కూడా కాశ్మీర్ లో అమలు కాబోతుండడం సంతోషకరమైన విషయం అని పేర్కొన్నారు. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం రిజర్వేషన్లు పౌరసత్వం తదితర వంటి అంశాలు కాశ్మీర్ ప్రజలు విద్యార్థులు యువత కల్పించుకోబోతున్నరు. ముఖ్యంగా గా కాశ్మీర్ ప్రాంతానికి చెందిన మహిళను వేరే రాష్ట్రానికి చెందిన పెళ్లి చేసుకుంటే ఆ మహిళలకు కాశ్మీర్ పౌరసత్వం తొలగింపబడెదీ. ఈ విధంగా అక్కరకు రాని చట్టాలు కాశ్మీర్లో అమలవుతూ చాలామంది ప్రజలను యువకులను చట్టాలు ఇబ్బందులకు గురిచేసేవి. ఈ నిర్ణయం కారణంగా చాలామంది కాశ్మీర్ ప్రజలు సంతోషకరంగా ఉండడం జరుగుతుంది కాశ్మీర్ కొరకు పోరాడి అమరులైన వీర జవాన్ల ఆత్మలు ఈ రోజు సంతోషం వెల్లువెత్తుతున్నాయి. యావత్ భారతదేశం మొత్తం కూడా సంబరాలు చేసుకోవాల్సిన రోజిదని పేర్కొంది.

# గోదావరి వదర తగ్గుముఖం పడుతుంది

**- త్వరలోనే అక్కడ సాధారణ పరిస్థితులు నెలకొంటాయి**

**- ప్రాణనష్టం నివారించగలిగాం**

**- సహాయక శిబిరాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాం**

**- హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత**

అమరావతి, ఆగస్టు7(ఆంఎన్ఎ) : గోదావరి వదరలు తగ్గుముఖం పడుతున్నాయని, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా నివారించగలిగామని ఏపీ హోం, విపత్తు నిర్వహణశాఖ మంత్రి మేకతోటి సుచరిత అన్నారు. మంగళవారం ఆమె అమరావతిలో విలేకరులతో మాట్లాడారు.. వరద ప్రాంతాల్లో విపత్తు నిర్వహణ సిబ్బందితో పాటు వివిధ ప్రభుత్వ శాఖలు సహాయక చర్యలు నిర్వహిస్తున్నాయని వివరించారు. సహాయ శిబిరాల్లో బాధితులకు అవసరమైన ఆహారం, మంచినీరు అందిస్తున్నట్లు సుచరిత చెప్పారు. ఆయా జిల్లాల మంత్రులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా అధికారులతో సమన్వయం చేసుకుని పని చేస్తున్నట్లు వెల్లడించారు. గోదావరిలో వరద క్రమంగా తగ్గుముఖం పడుతుండటంతో త్వరలోనే అక్కడ సాధారణ పరిస్థితులు నెలకొంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం గుంటూరు గ్రామీణ మండలం పరిధిలో వాలంటీర్ల పోస్టులకు ఎంపికైన వారికి మాంటిస్సోరి పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నవరత్నాలతో పాటు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల్ని ప్రజల ముంగిట చేర్చే బాధ్యత గ్రామవాలంటీర్లదేనని సుచరిత అన్నారు. ప్రజల అవసరాలను, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి, వాటిని నెరవేర్చే బాధ్యతను వాలంటీర్లు తీసుకోవాలన్నారు. గతంలో జన్మభూమి కమిటీల మాదిరిగా ప్రవర్తిస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని హెచ్చరించారు. కులమతాలు, పార్టీలతో సంబంధం లేకుండా అర్హులం దరీ కీ సంక్షేమ పథకాలు అందించాలన్నారు. నవరత్నాలతో పాటు గ్రామంలోని ఇతర సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చాలని సూచించారు.

క్రీడలు

# పొల్లార్డ్‌కు మ్యాచ్ ఫీజులో కోత.. ఖాతాలో 1 డీమెరిట్ పాయింట్..



దుబాయ్: ఫ్లోరిడాలో భారత్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో అంపైర్ సూచనలను ధిక్కరించినందుకు గాను వెస్టిండీస్ ఆల్‌రౌండర్ కిరన్ పొల్లార్డ్‌కు మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించారు. అలాగే పొల్లార్డ్ ఖాతాలో 1 డీమెరిట్ పాయింట్‌ను చేర్చారు.

ఈ నెల 4వ తేదీన ఫ్లోరిడాలో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత్ విండీస్‌పై 22 పరుగుల తేడాతో డక్‌వర్త్ లూయిస్ విధానంలో గెలుపొందిన విషయం విదితమే. కాగా మ్యాచ్‌లో ఓ దశలో పొల్లార్డ్ ఆన్‌ఫీల్డ్ అంపైర్ల అనుమతి తీసుకోకుండానే సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌ను పిలిచాడు. అంపైర్లు తరువాతి ఓవర్ వరకు ఆగమని చెప్పినా పొల్లార్డ్ వినిపించుకోలేదు. దీంతో పొల్లార్డ్ మ్యాచ్ రిఫరీ జెఫ్ క్రో ఎదుట విచారణకు హాజరయ్యాడు. ఈ క్రమంలో పొల్లార్డ్ ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.4 కింద తప్పు చేసినట్లు జెఫ్ క్రో నిర్ధారించి పొల్లార్డ్‌కు మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించడమే కాక.. అతని ఖాతాలో 1 డీమెరిట్ పాయింట్‌ను చేర్చారు.

అయితే ఏ క్రికెటర్ అయినా సరే.. అంతర్జాతీయ ఫార్మాట్‌లో మ్యాచ్‌లు ఆడేటప్పుడు 24 నెలల కాలవ్యవధిలో అంతకన్నా ఎక్కువ డీమెరిట్ పాయింట్లను పొందితే అప్పుడు వాటిని సస్పెన్షన్ పాయింట్ల కింద మారుస్తారు. ఈ క్రమంలో రెండు సస్పెన్షన్ పాయింట్లు అయితే ఆ ప్లేయర్‌ను 1 టెస్టు లేదా 2 వన్డేలు లేదా 2 టీ20లు ఆడకుండా (ఏది ముందుగా ఆడితే అది) నిషేధిస్తారు.

## టెస్టులకు గుడ్‌బై చెప్పిన సఫారీ పేసర్

జొహాన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికా స్పీడ్‌స్టర్ డెయిల్ స్టెయిన్ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌పై దృష్టి పెట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాడు. 2004లో ఇంగ్లండ్‌పై టెస్టు అరంగేట్రం చేసిన 36 ఏండ్ల స్టెయిన్ 93 టెస్టుల్లో 439 వికెట్లు పడగొట్టి దక్షిణాఫ్రికా తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డుల్లోకెక్కాడు. ఈ ఏడాది ఆరంభంలో శ్రీలంకతో సొంతగడ్డపై ఆడిన టెస్టే స్టెయిన్‌కు చివరిది. చాలా కాలం నుంచి గాయాలతో సతమతమవుతున్న స్టెయిన్ వన్డే, టీ20 క్రికెట్‌పై దృష్టి సారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నాడు. నేనెంతగానో ఇష్టపడే టెస్టు ఫార్మాట్‌కు వీడ్కోలు చెబుతున్నా. నా వరకైతే క్రికెట్‌లో టెస్టులే అత్యుత్తమం. సంప్రదాయ ఆట మనల్ని శారీరకంగా, మానసికంగా, భావోద్వేగాల పరంగా పరీక్షిస్తుంది. ఇక మీదట టెస్టులు ఆడలేను అనే ఊహే భయంకరంగా ఉంది. కానీ అన్ని ఫార్మాట్లకు దూరమవడం కంటే ఏదో ఒకదాన్ని వదులుకోవడమే మంచిదనిపించింది. ఇక పరిమిత ఓవర్లపై దృష్టిపెడతా. ఈ ప్రయాణంలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలుఅని సోమవారం డెయిల్ ప్రకటించాడు. స్టెయిన్ దక్షిణాఫ్రికా తరఫున అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గానే కాకుండా.. ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక వికెట్ల వీరుల జాబితాలో ఎనిమిదో స్థానంతో ఆటకు వీడ్కోలు పలికాడు. క్రికెట్ దక్షిణాఫ్రికా చీఫ్ ధబాంగ్ మాట్లాడుతూ.. ప్రపంచ క్రికెట్‌లో స్టెయిన్ ఆల్‌టైమ్ గ్రేట్ అనడంలో సందేహం లేదు. నిలకడైన ఫాస్ట్ బౌలర్‌గా దక్షిణాఫ్రికా పేస్ విభాగాన్ని ముందుండి నడిపించాడు. యువ ఆటగాళ్లకు అతడు స్ఫూర్తిదాయకంఅని పేర్కొన్నాడు.

# యాషెస్ తొలి టెస్టులో ఘన విజయం



బర్మింగ్‌హామ్ : ఇంగ్లిష్ గడ్డపై యాషెస్ సిరీస్ తొలి టెస్టులో ఆస్ట్రేలియా అదరగొట్టింది. ఆతిథ్య ఇంగ్లండ్‌ను 251 పరుగుల భారీ తేడాతో ఓడించి... ప్రపంచకప్ సెమీఫైనల్ ఓటమికి కాస్త ప్రతీకారం తీర్చుకుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో నిలిచి.. 14 ఏండ్ల తర్వాత ఇంగ్లండ్ గడ్డపై యాషెస్ సిరీస్‌లో ఆధిక్యం సాధించింది. 398 పరుగుల లక్ష్యఛేదన కోసం ఓవర్‌నైట్ స్కోర్ 13/0తో చివరి రోజైన సోమవారం బరిలోకి దిగిన ఇంగ్లిష్ జట్టు... ఆసీస్ స్పిన్నర్ నాథన్ లియాన్(6/49), పేసర్ కమిన్స్(4/32) ధాటికి 146 పరుగులకే కుప్పకూలిపోయింది. తొమ్మిదో స్థానంలో వచ్చిన క్రిస్ వోక్స్(37; 54 బంతులు, 7ఫోర్లు) ఇంగ్లిష్ జట్టు టాప్‌స్కోరర్ కాగా... జేసన్ రాయ్(28; 58 బంతులు, 4ఫోర్లు), కెప్టెన్ జో రూట్(28; 57 బంతులు, 3ఫోర్లు) మాత్రమే కాసేపు నిలబడగలిగారు. మరోవైపు రెండు ఇన్నింగ్స్‌లో శతకాలు సాధించి ఆసీస్ విజయంలో ప్రధాన పాత్ర పోషించిన స్టీవ్ స్మిత్(144, 142)కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.

న లియాన్..

మ్యాచ్ చివరి రోజు.. కష్టతరంగా మారిన పిచ్... కండ్ల ముందు కొండంత లక్ష్యం.. కనీసం డ్రా కోసమైనా పోరాడదామని బరిలోకి దిగిన ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ ఏ మాత్రం నిలువలేకపోయారు. ఆసీస్ స్పిన్నర్ నాథన్ లియాన్, పేసర్ కమిన్స్ గర్జనతో గజగజలాడిపోయారు. ఓవర్‌నైట్ స్కోరు 13/0తో ఇంగ్లండ్ ఓపెనర్లు రోరీ బర్న్స్, జేసన్ రాయ్ బరిలోకి దిగారు. తన 7పరుగుల ఓవర్‌నైట్ స్కోరుకు 4రన్స్ మాత్రమే జోడించిన బర్న్స్... కమిన్స్ బౌలింగ్‌లో కాసేపటికే ఔటయ్యాడు. ఆ తర్వాత రాయ్‌తో కలిసి కెప్టెన్ రూట్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. రెండో వికెట్‌కు 41 పరుగులు జోడించాక భారీ షాట్ ఆడేందుకు ముందుకొచ్చిన రాయ్(28).. లియాన్ బౌలింగ్‌లో బౌల్డయ్యాడు. ఆ తర్వాత వచ్చిన డెన్లీ(11)ని, కుదురుగా ఆడుతున్న రూట్(28)ను లియాన్ వెనక్కి పంపాడు. అక్కడితో భోజన విరామ సమయానికి 85/4 వద్ద ఇంగ్లండ్ నిలిచింది. ఆట ప్రారంభమైన కాసేపటికే బట్లర్(1)ను కమిన్స్ బౌల్డ్ చేశాడు. ఓ దశలో 2వికెట్లకు 60 వద్ద ఉన్న ఇంగ్లిష్ జట్టు ఏకంగా 85/5కు పడిపోయింది. ఇక ఆ తర్వాత జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ కూడా చెరో ఆరుపరుగులే చేసి పెవిలియన్ చేరారు. ఆ స్థితిలో క్రిస్ వోక్స్(37).. మొయిన్ అలీ(4) సాయంతో ఇన్నింగ్స్‌ను నిలిపే ప్రయ త్నం చేశాడు. అయితే కాసేపటికే అలీని వెనక్కిపంపిన లియాన్ ఐదో వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆ తర్వాతి బంతికే బ్రాడ్‌ను ఔట్ చేయగా.. కాసేపటికే వోక్స్‌ను కమిన్స్ పెవిలియన్‌కు చేర్చడంతో 146 పరుగులకే టీ విరామం కంటే ముందే ఇంగ్లండ్ ఆలౌటైంది. ఆసీస్ 251 పరుగులతో ఘన విజయం సాధించింది.

# శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ యంఎస్.ప్రభాకర్ రావు



తిరుపతి, ఆగష్టు 6:తిరుమల శ్రీవారిని రాష్ట్ర ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సమేతంగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా...ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందచేసి ప్రభాకర్ రావును పట్టువస్త్రంతో సత్కరించారు.స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

# జూరాల ప్రాజెక్టు 3.60 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



జోగులాంబ గద్వాల జిల్లా, ఆగష్టు 6: జూరాల ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో మరింత పెరగనుంది. ఎగవన కురుస్తున్న భారీ వర్షాలకు అల్మట్టి డ్యామ్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. అల్మట్టి నుంచి నారాయణపూర్ డ్యామ్‌కు 3.60 లక్షల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. నారాయణపూర్ డ్యామ్ నుంచి మరో రెండు గంటల్లో నీటిని విడుదల చేయనున్నారు. 3.60 లక్షల క్యూసెక్కుల నీటిని అధికారులు జూరాలకు వదలనున్నట్లు సమాచారం అందించారు.

## కాశ్మీర్‌పై నిర్ణయం సాహసోపేతం: ఉద్ధవ్ ఠాక్రే

ముంబయి,ఆగస్ట్6 (ఆంఎన్ఎ): జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దుపై శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రే హర్షం వ్యక్తంచేశారు. జమ్ముకశ్మీర్‌ను విభజిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. స్వతంత్ర భారతం అన్న మాట ఇవాళ పరిపూర్ణమైందన్నారు. కేంద్రం తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయంతో దివంగత నేతలు వాజ్‌పేయీ, బాల్ ఠాక్రే స్వప్నం నెరవేరినట్టయిందన్నారు. చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాకు ఉద్ధవ్ ఠాక్రే కుమారుడు ఆదిత్య ఠాక్రే అభినందనలు తెలిపారు.

## 370 రద్దును స్వాగతించిన ఆర్ఎస్ఎస్

### దేశ ప్రయోజనాల కోసమే అని వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): జమ్మూకశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించే 370 అధికరణను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ స్వాగతించింది. ప్రభుత్వం అత్యంత సాహసంగా ఈ చర్య తీసుకుందని ప్రశంసలు కురిపించింది. కేంద్ర ప్రభుత్వ చర్య జమ్మూకశ్మీర్‌కే కాకుండా దేశప్రజల ప్రయోజనాలకు చాలా అవసరమని ఆర్ఎస్ఎస్ పేర్కొంది. స్వార్థ ప్రయోజనాలను, రాజకీయ విభేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించి, మద్దతుగా నిలవాలని కోరింది. ప్రతి ఒక్కరూ కేంద్ర నిర్నయాన్ని స్వాగతించాలని తెలపింది. ఇదో చారిత్రక ఘట్టంగా అభివర్ణించింది.

# కేంద్ర నిర్ణయానికి టీఆర్ఎస్ మద్దతు

### - పార్లమెంట్‌లో మద్దతు తెలిపిన ఎంపీ నామా




న్యూఢిల్లీ, ఆగస్టు 6(ఆర్ఎన్ఎ) : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, విభజన బిల్లులకు టీఆర్ఎస్ మద్దతు తెలిపింది. సోమవారం రాజ్యసభలో బిల్లును ఆమోదిం పజేసిన కేంద్రం, తాజాగా మంగళవారం పార్లమెంట్ బిల్లులను ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా టీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. చరిత్ర చేసిన తప్పులను సరిదిద్దాల్సిన అసవరం ఉందని అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ కూడా భారత భూభాగం కావాలన్నారు. కశ్మీర్ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యులం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యతో కశ్మీర్ ప్రజల జీవితాలు మారను న్నట్లు నామా చెప్పారు. కశ్మీరీల జీవితాలు మారుతుంటే, అప్పుడు వాళ్లకు అది చీకటి రోజు ఎందుకు అవుతుందని, ఇది వాళ్లకు క్రాంతి దినమని నామా సభలో తెలిపారు. సుందర కశ్మీరాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంద ని అన్నారు. బిల్లుతో జమ్మూ కశ్మీర్ ప్రజలకు న్యాయం జరు గుతుందని అన్నారు. బిల్లుకు మద్దతు ఇవ్వకుంటే దేశద్రోహులుగా చూస్తారన్నారు. కశ్మీర్‌కు విరోధు లుగా భావిస్తారన్నారని, అందుకే బిల్లుకు మద్దతు ఇవ్వాల్సి ఉందన్నారు.

# లోయలో పడ్డ స్కూల్ బస్సు.. 9 మంది విద్యార్థులు మృతి



డెహ్రాడూన్, ఆగస్ట్6: ఉత్తరాఖండ్‌లోని లాంబ్గాన్‌లో మంగళవారం ఉదయం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. విద్యార్థులతో వెళ్తున్న ఓ పాఠశాల బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 9 మంది విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. గాయపడ్డ విద్యార్థులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

సినిమా

# 'లాయర్ సాబ్'గా బాలయ్య!





ఒకప్పుడు గ్యాప్ లేకుండా సినిమాలు చేసిన నందమూరి బాలకృష్ణ, ఎన్టీఆర్ బయోపిక్‌ల తరువాత స్లో అయ్యాడు. కథానాయకుడు, మహానాయకుడు సినిమాలు డిజాస్టర్లు కావటంతో తదుపరి చిత్రాన్ని మొదలు పెట్టేందుకు చాలా సమయం తీసుకున్నాడు. ఇటీవల కేయస్ రవికుమార్ దర్శకత్వంలో సినిమాను ప్రారంభించాడు బాలయ్య.

ఈ సినిమా తరువాత ఓ రీమేక్ సినిమాలో నటించే ఆలోచనలో బాలయ్య ఉన్నట్టుగా తెలుస్తోంది. బాలీవుడ్‌లో సూపర్ హిట్ అయిన పింక్ సినిమాను తమిళ్‌లో అజిత్ హీరోగా రీమేక్ చేశారు. ఇప్పుడు అదే సినిమాను తెలుగులో బాలయ్య హీరోగా, దిల్ రాజు నిర్మాణంలో రూపొందించే ఆలోచనలో ఉన్నట్టుగా తెలుస్తోంది. అంతేకాదు ఈ సినిమాకు లాయర్ సాబ్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారట. ప్రస్తుతం చర్చల దశలో ఉన్న ప్రాజెక్ట్‌పై త్వరలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# క్రిమినల్ లాయర్‌గా రకుల్ !

శ్రీనివాస కళ్యాణం చిత్రం తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న నితిన్ .. వెంకీ కుడుముల దర్శకత్వంలో భీష్మ అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. రష్మిక మందన్న చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమాను ఈ ఏడాది చివర్లో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. మహతి సాగర్ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. మరోవైపు చంద్రశేఖర్ ఏలేటి దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నాడు నితిన్. వీటితో పాటు తనతో ఛల్ మోహన్ రంగ సినిమాను తెరకెక్కించిన కృష్ణ చైతన్య దర్శకత్వంలోను నితిన్ సినిమా చేయనున్నాడు. సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ఠ మూవీ బ్యానర్‌పై నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించనున్నాడు. 2020 సమ్మర్‌లో ప్రారంభం కానున్న ఈ ప్రాజెక్ట్‌కి పవర్ పేట అనే టైటిల్‌ని ఫిక్స్ చేసినట్టు టాక్.

చంద్రశేఖర్ ఏలేటి– నితిన్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న చిత్రంలో నితిన్‌తో రకుల్ జోడి కడుతుందని కొన్నాళ్ళుగా వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో రకుల్ కథానాయికగా నటించడం వాస్తవమే అని అంటున్నారు. ఆమె క్రిమినల్ లాయర్ పాత్రలో కనిపించనుందని చెబుతున్నారు. అతి త్వరలోనే ఈ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుంది. 2017లో వచ్చిన స్పైడర్ తర్వాత రకుల్ ఏ తెలుగు సినిమా చేయలేదు . మధ్యలో కథానాయకుడు చిత్రంలో గెస్ట్ రోల్ పోషించింది. మరో రెండు రోజులలో మన్మథుడు 2 చిత్రంతో ప్రేక్షకులని పలకరించనుంది.

# వెబ్ సిరీస్‌లో అక్షరహాసన్

కమలహాసన్ ఇద్దరు కూతుళ్లు శ్రుతీహాసన్, అక్షరహాసన్‌లు తండ్రి బాటలోనే పయనిస్తున్నారు. వీరిలో శ్రుతీహాసన్ ఇప్పటికే స్టార్ హీరోయిన్‌గా రాణిస్తోంది. రెండో కూతురు అక్షరహాసన్ సైతం ఇదే ప్రయత్నంలో ఉంది. అయితే ఇద్దరూ హిందీ చిత్రాలతోనే నటిగా ఎంట్రీ ఇచ్చారు. శ్రుతీహాసన్ లక్ చిత్రంతో పరిచయం కాగా, అక్షరహాసన్ సమితాబ్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చింది. తొలి చిత్రంలోనే అమితాబ్‌బచ్చన్, తమిళ నటుడు ధనుష్‌తో కలిసి నటించింది. అయినా ఆ తరువాత ఎక్కువ చిత్రాల్లో నటించలేదు. ఆ మధ్య అజిత్ హీరోగా నటించిన వివేగం చిత్రంలో గెస్ట్‌గా మెరిసింది. ఆ తరువాత ఇటీవల తన తండ్రి కమలహాసన్ నటుడు విక్రమ్ హీరోగా నిర్మించిన కడారం కొండాన్ చిత్రంలో కీలక పాత్రను పోషించింది.

ఇలా ముఖ్య పాత్రల్లోనే కానీ హీరోయిన్‌గా నటించే అవకాశాన్ని దక్కించుకోలేదు. ఇలాంటి పరిస్థితిలో నటి అక్షరహాసన్‌కు కథానాయకిగా నటించే అవకాశం వచ్చింది. అయితే అది సినిమాలో కాదు. వెబ్ సిరీస్‌లో. నేడు వెబ్ సిరీస్‌లు సినిమాలకు ధీటుగా నిర్మాణం జరుగుతున్నాయి. కాజల్ అగర్వాల్ లాంటి టాప్ హీరోయిన్లు కూడా వెబ్ సిరీస్ వైపు దృష్టిసారిస్తున్నారు. శ్రుతీహాసన్ సైతం ఇటీవల ఓ హాలీవుడ్ వెబ్ సిరీస్‌కు సై అంది. అక్షరహాసన్ తమిళ వెబ్ సిరీస్‌లో నటించబోతోంది అంతే తేడా. ఈ వెబ్ సిరీస్ ద్వారా నవ దర్శకుడు శివశంకర్ పరిచయం కానున్నాడు. ఇందులో నటి అక్షరహాసన్‌తో పాటు నటి సునైనా, గాయత్రి నటిస్తున్నారు. దీన్ని దర్శకుడు విష్ణువర్ధన్ నిర్మించడం విశేషం. ఈయన ఇంతకు ముందు అరిందుమ్ అరియామలుమ్, అజిత్ హీరోగా ఆరంభం, బిల్లా వంటి హిట్ చిత్రాలను తెరకెక్కించారన్నది గమనార్హం. కాగా అక్షరహాసన్ నటిస్తున్న ఈ వెబ్ సిరీస్ సెల్‌ఫోన్ ఇతి వృత్తంతో సాగే సస్పెన్స్, థ్రిల్లర్ కథాంశంతో రూపొందనుందని సమాచారం. మరి ఈ వెబ్ సిరీస్ అక్షరహాసన్ కెరీర్‌కు ఏ మాత్రం ఉపయోగపడుతుందో చూడాలి.



## తమిళంలోకి నబా నటేష్

పలు కన్నడ చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్న నటి నబా నటేష్. తెలుగులో 'నన్ను దోచుకుందువటే' చిత్రం ద్వారా అడుగుపెట్టింది. తాజాగా పూరి దర్శకత్వంలోని 'ఇస్మార్ట్ శంకర్' చిత్రంతో యువకుల మన్ననలు పొందుతోంది. తమిళ కుర్రకారు పలువురు కూడా నబాకు సామాజిక మాధ్యమాల్లో అభినందనలు తెలియజేస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల ఆమె ట్విట్టర్‌లో ప్రేక్షకులతో ముచ్చటించింది. ఈ సందర్భంగా పలువురు తమిళ యువకులు కోలీవుడ్‌లో ఎప్పుడు నటిస్తారని ప్రశ్నించారు. ' ఓ సినిమాలో నటించేందుకు ఒప్పందం జరిగింది. త్వరలోనే అధికారికంగా సదరు సంస్థ ప్రకటిస్తుంది. తప్పకుండా తమిళ ప్రేక్షకులను త్వరలో పలకరిస్తానని' ఈ ముద్దుగుమ్మ బదులిచ్చింది. ఓ పెద్ద హీరో చిత్రంలోనే అమ్మడు హీరోయిన్‌గా ఎంపికైనట్లు కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఏ సినిమా అనేది నబా ఇంకా ఖరారు చేయలేదు.

# ఫ్లూరెసెన్స్ ఇమేజింగ్ టెక్నాలజీతో 'స్తనాల క్యాన్సర్ వ్యాధి' నివారణలో కీలక మార్పులు

హైదరాబాద్, ఆగస్టు, 6: ప్రతి దీప్తి (కాంతి కిరణశక్తి) ఇమేజింగ్ (ఫ్లూరెసెన్స్ ఇమేజింగ్ –ఎఫ్‌ఐ) టెక్నాలజీ వినియోగంతో స్తన క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై బెంగళూరు నగరంలో ప్రముఖ వైద్యుల ఆధ్వర్యంలో వర్క్ షాప్‌లు, ప్యానెల్ చర్చాగోష్టులు జరిగాయి. అమెరికాలోని జీడబ్ల్యూ స్కూల్ ఆఫ్ మెడిసిన్ అండ్ హెల్త్ సైన్సెస్‌లో పేరొందిన స్తన క్యాన్సర్ నిపుణుడు డాక్టర్ వైంట్రిటిట్‌తో భారతదేశం నుంచి ఈ సదస్సుకు హాజరైన వైద్యులు పరిచయం చేసుకున్నారు.

డాక్టర్ వైంట్రిటిట్ తన సహచర భారతీయ వైద్యులకు స్తన క్యాన్సర్ వ్యాధికి శస్త్రచికిత్సతోపాటు పునర్వ్యవస్థీకరణలో ఫ్లూరెసెన్స్ ఇమేజింగ్ టెక్నాలజీ పాత్రను వివరించారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు శస్త్రచికిత్సకు ప్రపంచ వ్యాప్తంగా వాడుతున్న టెక్నాలజీకి ఫ్లూరెసెన్స్ ఇమేజింగ్ (ఎఫ్‌ఐ) టెక్నాలజీకి సారూప్యతలు ఉన్నాయి. నిజమైన సమయంలో క్లినికల్‌గా గణనీయమైన కార్యాచరణ సమాచారంతో రోగుల ఆరోగ్య పరిరక్షణ, భద్రత కల్పించడంతోపాటు భారాన్ని తగ్గిస్తుంది.

స్తన క్యాన్సర్‌కు శస్త్ర చికిత్స చేస్తున్న సమయంలో సర్జన్లు రోగులకు సురక్షితమైన ఇండోక్యానైన్ గ్రీన్ (ఐసీజీ) డై ఇంజక్షన్ అందజేస్తారు. ఫ్లూరెసెన్స్ ఇమేజింగ్ టెక్నాలజీ సాయంతో జరిగే శస్త్ర చికిత్సా సమయంలో నరాల్లో రక్త ప్రసరణ, శరీరంలోని వివిధ భాగాల్లో అంతర్గతంగా పనిచేసే అవయవాల పనితీరును తెలుసుకోవచ్చు. ప్రస్తుతం వాడుతున్న టెక్నాలజీతో పోలిస్తే ఎఫ్‌ఐ వినియోగంతో విశ్వసనీయత, బహుళ అప్లికేషన్లతో కూడి ఎఫ్‌ఐ టెక్నాలజీ వైవిధ్య భరితంగా ఉంటుంది.

ఈ సందర్భంగా డాక్టర్ వైంట్రిటిట్ మాట్లాడుతూ'పెరిగిపోతున్న క్యాన్సర్ ప్రాబల్యం, శస్త్రచికిత్సా విధానాల్లో సంక్లిష్టత కారణంగా మేం ఇన్ ఫ్రారెడ్ ఫ్లూరెసెన్స్ ఇమేజింగ్ (ఎఫ్‌ఐ) టెక్నాలజీ వినియోగం పెంచుతున్నాం. దీంతో క్యాన్సర్ వ్యాధి నివారణకు ప్రయోజనదాయక మార్గాలను అన్వేషిస్తున్నాం. స్తన క్యాన్సర్ వ్యాధి శస్త్ర చికిత్సలో సమస్యలను నివారించడానికి ఎఫ్‌ఐ టెక్నాలజీ ఉపయుక్తంగా ఉంటుంది. ఎఫ్‌ఐ టెక్నాలజీ బ్రెస్ట్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పలువురు రోగుల జీవితాలను మెరుగు పరిచేందుకు ఉపకరిస్తోంది. స్థూలంగా ఆరోగ్య పరిరక్షణ ఖర్చు తగ్గించి వేస్తుంది. పలు సమస్యలను అధిగమించేందుకు తోడ్పాటునిస్తుంది' అని చెప్పారు.

# బాలీవుడ్ సూపర్‌స్టార్ షారూఖ్‌ఖాన్‌కు లాట్రోబ్ వర్శిటీ పురస్కారం



హైదరాబాద్, : గ్లోబల్ ఐకాన్, బహుళ సినీ అవార్డుల గ్రహీత, సినీ నిర్మాత, మహిళా సమానత్వాన్ని ఆకాంక్షించే బాలీవుడ్ సూపర్ స్టార్ షారూఖ్‌ఖాన్‌కు ఆస్ట్రేలియాలో జరిగే మెల్‌బోర్న్ భారత చలన చిత్ర ఉత్సవం (ఐఎఫ్‌ఎఫ్‌ఎం)లో అత్యున్నత పురస్కారం అందజేయనున్నది. అణగారిన వర్గాల పిల్లల అభ్యున్నతికి మద్ధతును ఇస్తూ అంకితభావంతో పని చేస్తున్నందుకు గుర్తింపుగా, ఎంఈఈఆర్ ఫౌండేషన్ ద్వారా మహిళా సాధికారత కోసం పని చేస్తూ, భారతీయ వినోద పరిశ్రమలో సాటిలేని విజయాలు సాధించినందుకు బాలీవుడ్ నటుడు షారూఖ్‌ఖాన్‌కు గౌరవ డిగ్రీ పట్టా, డాక్టర్ ఆఫ్ లెటర్స్ అందజేయనున్నది. షారూఖ్‌ఖాన్ తండ్రి మీర్ తాజ్ మహమ్మద్ ఖాన్ పేరిట ఏర్పాటైన దాతృత్వ ఫౌండేషన్ 'మీర్ ఫౌండేషన్'. ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు సాధికారత కల్పించడంతోపాటు క్షేత్రస్థాయిలో పరిస్థితుల్లో మార్పు తెచ్చేందుకు ఈ ఫౌండేషన్ ఏర్పాటైంది. ఆసిడ్ దాడి నుంచి బయటపడిన వారికి మద్దతు ఇవ్వడంతోపాటు కీలక ప్రాంతాల్లో మహిళలకు సాధికారత కల్పించడంపైనే ఫౌండేషన్ ఫోకస్ పెడుతుంది. యాసిడ్ దాడి బాధితులకు చేయూతనివ్వడమే కాక, దేశవ్యాప్తంగా వివిధ అంశాల్లో మహిళలు, బాలలకు అవసమరైన శస్త్ర చికత్సకు పోషకురాలిగా ఫౌండేషన్ వ్యవహరిస్తుంది. వైద్యారోగ్య శిబిరాలను, సినిమాల ప్రదర్శన కల్పిండం ద్వారా మహిళలు, బాలలకు లబ్ధి చేకూరుస్తుంది. ఈ సందర్భంగా లాట్రోబ్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జాన్ దేవార్ మాట్లాడుతూ 'షారూఖ్ ఖాన్ దాతృత్వ కార్యక్రమాలు, యూనివర్శిటీ విలువలతో అనుసంధానమై ఉన్నాయి. భారతదేశంలో మహిళల సమానత్వానికి మద్దతు కూడగట్టి, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడుతూ సామాజిక మార్పుకు చాంపియన్‌గా నిలిచిన షారూఖ్ ఖాన్ విలువలు లాట్రోబ్ యూనివర్శిటీ విలువలకు దగ్గరగా ఉన్నాయి. ఎనిమిది సంవత్సరాలుగా భారత ప్రముఖ సినిమా నటులు అమితాబ్ బచ్చన్, విద్యాబాలన్, రాజ్ కుమార్ హిరాణీలను లాట్రోబ్‌లో మెల్‌బోర్న్ భారత చలన చిత్రోత్సవంలో సన్మానించినందుకు గర్వంగా ఉంది' అని చెప్పారు. తనకు లాట్రోబ్ యూనివర్శిటీ గౌరవం లభించడంపై షారూఖ్ ఖాన్ స్పందిస్తూ తన మానవీయ విలువలకు గుర్తింపునిస్తూ తొలిసారి ఆస్ట్రేలియాలో పురస్కారం అందజేయడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు.

# ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం

## ఆరుగురు మృతి

న్యూఢిల్లీ,ఆగస్టు6(ఆర్ఎన్ఎ): దేశ రాజధాని ఢిల్లీలో ఘోర ప్రమాదం సంభవించింది. జకీర్‌నగర్ ప్రాంతంలోని ఓ నాలుగు అంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 11 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్ని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం సమీపాన అత్యంత రద్దీగా ఉండే జకీర్‌నగర్ ప్రాంతంలో నాలుగంతస్తుల భవనంలో మంగళవారం తెల్లవారుజామున 2గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ ంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. దాదాపు మూడు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాద సమయంలో చాలా మంది గాఢనిద్రలో ఉండటంతో మరణాలు సంభవించాయని పోలీసులు తెలిపారు. ఓ విద్యుత్తు బాక్స్‌లో జరిగిన షార్ట్‌సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతామని తెలిపారు.

# మహారాష్ట్రను వీడని వర్షాలు

ముంబై,ఆగస్టు6(ఆర్ఎన్ఎ): మహారాష్ట్రను వరుణుడు వీడటం లేదు. గత రెండు వారాలుగా భారీగా కురుస్తున్న వర్షాలతో ఆర్థిక రాజధాని చిగురుటాకులా మారింది. వేలాది నివాస ప్రాంతాలు నీట మునిగాయి. రవాణా వ్యవస్థ స్తంభించింది. వాల్వా, ఇస్లాంపూర్,సంగ్లీ ప్రాంతాల్లో కుండపోత వర్షాలతో వరదలు ముంచెత్తాయి. 30 మందిని కాపాడిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు..స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. మరోవైపు రాయ్ గఢ్ జిల్లాలో అంబేనాలీ ఘాట్, సతారా జిల్లా మహాభలేశ్వర్ ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## ఏకపక్ష నిర్ణయాలతో..

# జాతీయ సమగ్రత సాధ్యం కాదు

- దేశభద్రతపై ప్రభావం చూపుతాయి
- ఈ దేశం ప్రజలతో నిర్మితమైంది.. మట్టితో కాదు
- ట్వీటర్‌లో కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ



న్యూఢిల్లీ, ఆగస్టు6(ఆర్ఎన్ఎ) : జమ్మూ కశ్మీర్ అంశంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎట్టకేలకు స్పందించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులను నిర్బంధంలో ఉంచి, ఏకపక్షంగా జమ్మూ కశ్మీంను విభజించడం వల్ల జాతీయ సమగ్రత సాధ్యం కాదని ఆయన తెలిపారు. ఈ దేశం ప్రజలతో నిర్మితమైంది.. మట్టితో కాదని ఆయన ట్వీట్ చేశారు. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అని నినదించిన గురజాడ అప్పారా వ్‌ను గుర్తుకు తెచ్చారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం పర్యావసనాలు దేశ భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతాయని రాహుల్ హెచ్చరించారు. రాహుల్ ట్వీట్ పట్ల చాలా మంది నెటిజన్లు ప్రతికూలంగా స్పందిస్తున్నారు. బీజేపీకి, కాంగ్రెస్‌కు తేడా ఇదంటూ.. కాంగ్రెస్ నేతలు స్వతంత్రానికి ముందు కశ్మీర్ భారత్‌లో భాగం కాదని మాట్లాడిన వీడియోను.. కశ్మీర్ భారత్‌లో విలీనమైందన్న అమిత్ షా వీడియోను పోస్ట్ చేస్తున్నారు. ఆర్టికల్ 370రద్దు పట్ల బీజేపీ వర్గాలు సంబరాలు చేసుకుంటున్నాయి. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బతికి ఉంటే.. వెళ్లి ప్రపంచానికి చెప్పండి, మోదీ ఆర్టికల్ 370ని రద్దు చేశాడని అనే వారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 370ని రద్దు చేయడం పట్ల జమ్మూ కశ్మీర్లోని సామాన్య ప్రజానీకం ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.

# సాగర్‌కు విడుదల అవుతున్న నీరు

## శ్రీశైలంనుంచి నీటి విడుదల

నల్లగొండ,ఆగస్టు6( ఆంఎన్ఎ): ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవడంతో కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో నిర్మించిన ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. ఎగువ రాష్ట్రాల నుంచి వచ్చిన వరద నీరు శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా చేరుతుండడంతో శ్రీశైలం జలాశయం నుంచి నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్‌కు నీటిని మళ్లించారు. 42 వేల 378 క్యూసెక్కుల వరద నీటిని సాగర్ డ్యాంలోకి పంపించడంతో నీటిమట్టం పెరిగింది. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 508 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటినిల్వ 312 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 128.2990 టీఎంసీలు నీరు చేరింది. ఔట్ ఎ÷–లో 410 క్యూసెక్కులు. కృష్ణానది ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలతో శ్రీశైలం డ్యాం ఎగునున్న డ్యామ్‌లన్నీ పూర్తి స్థాయి నీటిమట్టాలకు చేరాయి. దీంతో శ్రీశైలం జలాశయానికి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న నీటి ప్రవాహం కొనసాగుతుండడంతో శ్రీశైలం రెండో విద్యుత్తు కేంద్రం ద్వారా సోమవారం మాధ్యాహ్నం నుంచి విద్యుత్తు ఉత్పత్తి నిర్వహిస్తూ.. సాగర్ జలాశయానికి 19,070 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి నీరు చేరడానికి ఒక రోజు సమయం పడుతుండడంతో సాగర్ జలాశయ నీటిమట్టం స్థిరంగా ఉంది. సాగర్ నుంచి ఎస్ఎల్బీసీ ద్వారా 800 క్యూసెక్కులు, డీటీ గేట్ ద్వారా 10 క్యూసెక్కులు, నీటి అవిరి ద్వారా 103 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. నాగార్జునసాగర్ ప్రధాన విద్యుత్తుత్పత్తి కేంద్రం ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని నాగార్జునసాగర్ జల విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం ఎస్ఈ రాజనర్సయ్య తెలిపారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.